తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం

07 సెప్టెంబర్ 2026

పేజీలు : 8

Follow :


## తబిత ఆశ్రమంలో చదువుకున్న

# అనాథ బాలికకు ఎంబీబీఎస్ సీటు

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

- కలెక్టర్ ప్రోత్సాహంతో వైద్య విద్యలో మరో ముందడుగు
- ఇంటర్‌లో 955 మార్కులతో ప్రతిభ చాటిన వి. సంధ్య
- నీట్ ఆన్‌లైన్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించిన సంధ్య



**పెద్దపల్లి,సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** తబిత ఆశ్రమంలో చిన్ననాటి నుంచి ఉంటూ విద్యాభ్యాసం కొనసాగించిన అనాథ బాలిక వి. సంధ్య తన ప్రతిభ, పట్టుదలతో ఎంబీబీఎస్ సీటు సాధించి స్ఫూర్తిదాయకంగా నిలిచారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.పెద్దపల్లి జిల్లా తబిత ఆశ్రమంలో 1వ తరగతి నుంచి విద్యాభ్యాసం కొనసాగించిన వి. సంధ్య ఇంటర్మీడియట్‌లో 955 మార్కులు సాధించారు.వైద్య విద్యలో ప్రవేశం సాధించాలనే ఆమె లక్ష్యాన్ని నెరవేర్చేందుకు లిజిల్లా కలెక్టర్‌లి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. సంధ్యకు నీట్ ఆన్‌లైన్ కోచింగ్ అందేలా ఏర్పాట్లు చేసి, ఆమె చదువుకు అవసరమైన ప్రోత్సాహం,సహకారం అందించారు.తబిత ఆశ్రమంలోనే ఉంటూ ఆన్‌లైన్ ద్వారా నీట్ కోచింగ్ తీసుకున్న సంధ్య పట్టుదలతో చదివి, మంచి ప్రతిభ కనబరిచి భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు.తనకు అందించిన సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆశించిన లక్ష్యాన్ని సాధించిన సంధ్యను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అభినందించారు. చిన్ననాటి నుంచి ఆశ్రమ సంరక్షణలో పెరిగి, విద్యపై దృష్టి సారించి వైద్య విద్యలో సీటు సాధించడం అభినందనీయమని తెలిపారు.సంధ్య సాధించిన విజయం ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు.ఆమె ఎంబీబీఎస్ విద్యను విజయవంతంగా పూర్తి చేసే వరకు అవసరమైన ప్రోత్సాహం,సహకారం అందిస్తామని తెలిపారు.విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.తబిత ఆశ్రమంలో ఉంటూ విద్యాభ్యాసం చేస్తున్న ఇతర బాలబాలికలు కూడా సంధ్యను స్ఫూర్తిగా తీసుకుని విద్యలో రాణించాలని సూచించారు. వారి విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.సంధ్య సాధించిన విజయం తబిత ఆశ్రమంలోని ఇతర బాలబాలికలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిస్తే ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని తెలిపారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి - సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండా

**- అన్ని రంగాల్లో పెద్దపల్లి ముందంజ - కాంగ్రెస్ సంక్షేమ పథకాలతో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారు**

**- కేటీఆర్ అసత్య ప్రచారాలు మానుకో - రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి చౌరస్తా నుండి జెండా చౌరస్తా వరకు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు బారి ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. రైతుల నుంచి గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత నియోజకవర్గంలో తనదేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1540 కోట్లు సన్న ధాన్యానికి బోనస్ చెల్లిస్తే, పెద్దపల్లి నియోజకవర్గంలో రూ.80.68 కోట్లను రైతులకు బోనస్ చెల్లించామని తెలిపారు. వరంగల్ డిక్లరేషన్ ఇచ్చిన హామీ మేరకు 25లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్లు ఒక్కో రైతుకు రూ. 2లక్షల చొప్పున రుణ మాఫీ చెల్లించి తిరిగి బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏనాడైనా ఏ ఒక్క రైతుకైనా లక్ష రూపాయల రుణ మాఫీ ఏక కాలంలో చేశారా అని ప్రశ్నించారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని, రైతులు ఎవరూ అధైర్యపడవద్దని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంపై బీఆర్ఎస్ అక్కసు వెళ్లగక్కుతోందని దుయ్యబట్టారు. రూ. 5లక్షల నుంచి 10లక్షల వరకు ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదలకు గుడిసెల రహిత తెలంగాణ లక్ష్యంగా అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటికే మొదటి విడతలో 3వేల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని గుర్తు చేశారు. రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇంటి పథకంతో పేదల సొంతింటి కల నెరవేరిందన్నారు. మరో 10 రోజుల్లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ. 88కోట్లు విడుదల చేయించామని, పనులు కొనసాగుతున్నాయని, మరో 80 కోట్లు భూ సేకరణ కోసం నిధులు మంజూరు చేయించనున్నట్లు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు విస్తరించి రూ. 53 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.స్వయాన కేంద్ర మంత్రి బండి సంజయ్ నియోజకవర్గ కేంద్రంలో ఆర్జేబీ పనులు నత్తనడకన సాగుతున్నాయని, కానీ పెద్దపల్లిలో మాత్రం ఆర్డీఓబీ పనులు చకచక సాగి పూర్తి దశకు చేరుకున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ సర్కారుపై మాజీ మంత్రి కేటీఆర్ అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల పట్ల ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని ప్రతిపక్షాలకు అది మింగుడుపడటం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు,డైరెక్టర్లు,పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గన్నేరువరంలో రసమయి దిష్టిబొమ్మ దహనం



**గన్నేరువరం, సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** మానకొండూర్ ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే రసమయి అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ గన్నేరువరం మండలకేంద్రంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రసమయి దిష్టిబొమ్మను దహనం చేశారు. రసమయి డౌన్ డౌన్ ఆయనకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సునిల్, ఎస్సీ సెల్ నేతలు అలవాల కోటి, మాతంగి అనిల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బిచ్చమెత్తిన చరిత్ర రసమయిదే తప్ప కవ్వంపల్లిది కాదని వారు స్పష్టం చేశారు. పెండ ఎత్తుకెళ్లిన చరిత్ర కూడా రసమయికి ఉందని ఆరోపించారు. ఎమ్మెల్యే దంపతుల ఉదాహరణ, ఔదార్యాన్ని ప్రశ్నించే అర్హత రసమయికి లేదని వారు స్పష్టం చేశారు. ఇకనుంచి ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు చేసినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా ఊర్కో బోమని , ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కటకం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్కూరి అనంతరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి,నాయకులు బుర్ర మల్లేశం గౌడ్, దొగ్గల ప్రదీప్,దేశరాజు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునికి సన్మానం



**కమాన్ పూర్, సెప్టెంబర్ 06, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాకమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సయ్యద్ అన్వర్ రెండోసారి ఎన్నికైన సందర్భంగా ఆదివారహా దేవస్థానం చైర్మన్ ముస్త్యాల దామోదర్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ షేవ్వ శంకరయ్య,జూలపల్లి మాజీ సర్పంచ్ బొల్లపల్లి శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, ఆడెపు రమేష్, ఆదివారహ దేవస్థానం డైరెక్టర్లు తీగల రాజయ్య, బుస శ్రీనివాస్, చాట్ల రాయమల్లు,పిల్లి రాజు, కొంతం శ్రీనివాస్, అన్నవేన శ్యామల -సదయ్య, నాయకులు చాట్ల గట్టయ్య, జంగపెల్లి శ్రీనివాస్, తిరుపతి, జెంగిలి కుమార్,బంగారి గట్టయ్య, గోడిసేలా స్వామి, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం వీడీసీల బాధ్యత



**సిరికొండ, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):**ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం గ్రామ అభివృద్ధి కమిటీల (వీడీసీ) బాధ్యత అని రావుట్ల గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ) చైర్మన్ ఈ. రమేష్ అన్నారు. ఈ బాధ్యతలో భాగంగానే గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ) ఆధ్వర్యంలో బీంగల్‌కు చెందిన శ్రీ శివసాయి మల్టీ స్పెషాలిటీ చిల్డ్రన్ హాస్పిటల్ సహకారంతో ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీడీసీ చైర్మన్ ఈ. రమేష్ మాట్లాడుతూ.. ఎంత డబ్బు ఉన్నప్పటికీ ఆరోగ్యం బాగాలేకపోతే ఆ సంపదకు విలువ ఉండదన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను గుర్తించి నివారించవచ్చని తెలిపారు గ్రామ సర్పంచ్ కోడిగేల రాజు రిబ్బన్ కట్ చేసి మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి జి. ఎర్రన్న, ఎం.ఎస్. జనరల్ సర్జన్ డాక్టర్ సూర్యనారాయణ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎస్. శ్రీనివాస్ గౌడ్, వీడీసీ సభ్యులు టీ. రాజన్న, ఎం. భాస్కర్, బి. కిషన్, రిక్క దామోదర్, ఎస్.కె. సాధుల్లా, డి. శశి, గట్టు సాయి, డి. శేఖర్, పి. దాస్, ఎస్. అభి, జి. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి రైతు మృతి



కరీంనగర్ క్రైమ్ , సెప్టెంబర్ 06 ( జనంసాక్షి ) :కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్ పల్లి గ్రామ శివారులో వ్యవసాయ పనులు చేసుకుంటున్న ఓ రైతు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసు కుంది. చామన పల్లి గ్రామానికి చెందిన బొజ్జ లచ్చయ్య, వయస్సు (55), వ్యవసాయ రైతు, తన వ్యవసాయ భూమిలోని బావి వద్ద వ్యవసాయ పనులు చేసుకుంటుండగా ప్రమాదవశాత్తు జారి బావిలో పడిపోయాడు. ఈ క్రమంలో బావిలో ఉన్న రాళ్లపై పడటంతో తలకు, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం నీటిలో పడిపోవడంతో మునిగిపోయినట్లు తెలుస్తోంది.లచ్చయ్య సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు అతని కోసం వెతకగా, బావి సమీపంలో అతని వస్తువులు,ఫోన్ కనిపించాయి. దీంతో బావిలో పడిపోయి ఉండవచ్చనే అనుమానంతో బావిలో పరిశీలించగా నీటిలో లచ్చయ్య కనిపించాడు. వెంటనే అతడిని బావిలో నుంచి బయటకు తీసి చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించి అప్పటికే లచ్చయ్య మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయం రాత్రి 11 గంటల, సమయంలో కుటుంబ సభ్యులకు తెలిసింది.మృతుడి భార్య బొజ్జ రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి శవపంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం నిర్వహించి, తదుపరి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# రామగుండంలో రూ 1000 కోట్లతో అభివృద్ధి పరుగులు



**యైటింక్లైన్ కాలనీ,(జనంసాక్షి) సెప్టెంబర్ 6:** రామగుండం నియోజకవర్గంలో సుమారు రూ.1,000 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ తెలిపారు. ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉద్యోగ కల్పనతో పాటు పర్యాటక రంగ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.రైతులకు సాగునీరు అందించేందుకు రామగుండం మొలుమూరు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని అందించడంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కీలక పాత్ర పోషించారని మహేష్ తెలిపారు. పాలకుర్తి మండలంలోని బండ్లవాగు ప్రాజెక్టుకు డీపీఆర్ సిద్ధం చేయడంతో పాటు, ధర్మారం మండలంలోని పత్తిపాక రిజర్వాయర్‌ను జఔజ నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేసేందుకు డీపీఆర్ రూపొందించినట్లు చెప్పారు. సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అన్నారు.ఆరు గ్యారెంటీలపై తప్పుడు ప్రచారం హేయంతెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి అంశాల్లోనూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి అప్పులే మిగిలాయని విమర్శించిన మహేష్.. ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శలు చేయడం కంటే ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని మాజీ ఎమ్మెల్యేలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, కార్పొరేటర్ దేవునపల్లి చక్రపాణి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి తిరుపతి, రామగుండం నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు పరకాల ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఊర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి బాదే రవితేజ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కర్రీ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ పోరుబాట



**గోదావరిఖని, జనంసాక్షి** ;కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, 1000 రోజుల పాలనలో వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి హాజరుకాగా, ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని ఆటో డ్రైవర్లకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ. .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిందని విమర్శించారు. .ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ సక్రమంగా అమలు కాలేదని విమర్శించారు. “రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఈ నెల 7న జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆటో కార్మికుల సంక్షేమ బిల్లును ప్రవేశపెట్టాలి” అని డిమాండ్ చేశారు. రామగుండంలో ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ట్రాఫిక్ చలాన్ల పేరుతో మరింత భారం మోపుతున్నారని హరీష్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు.ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సంక్షేమ బిల్లు తీసుకురావాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, కౌశిక హరి, మేకల సమ్మయ్య, ఆటో కార్మిక సేవ సమితి అధ్యక్షులు కదార్ల శ్రీధర్ మరియు భారీ సంఖ్యలో ఆటో కార్మికులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కొమురయ్య



యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)సెప్టెంబర్ 6: కార్మిక హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కామ్రేడ్ కొమురయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ప్రతి కార్మికుడి బాధ్యత అని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు. కామ్రేడ్ కొమురయ్య 30వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం అర్జీ – 2లోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.బ్రాంచ్ సహాయ కార్యదర్శి శ్యాంసన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్, బ్రాంచ్ కార్యదర్శి గంధం సాంబశివరావు, కాంట్రాక్టు వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర తిరుపతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి గంధం సాంబశివరావు మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుడు పదవీ విరమణ అనంతరం తన శేష జీవితాన్ని ఇతరులపై ఆధారపడకుండా గౌరవంగా గడపాలనే లక్ష్యంతో కామ్రేడ్ కొమురయ్య అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. కార్మికులకు పెన్షన్ హక్కు సాధించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.కోల్ ఇండియాలో కార్మికులకు పెన్షన్ అమలవుతున్న సమయంలో సింగరేణిలో కూడా పెన్షన్ అమలు కోసం కార్మికులను చైతన్యపరిచి ఉద్యమాలు నిర్వహించిన మహనీయుడు కొమురయ్య అని అన్నారు. ఆ సమయంలో పెన్షన్‌ను వ్యతిరేకించిన కొందరు నాయకులే అనంతరం పెన్షన్ పథకంలో చేరి ప్రయోజనం పొందారని పేర్కొన్నారు.అలాగే కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా మార్చేందుకు కూడా కొమురయ్య నిరంతరం ఉద్యమాలు చేశారని, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల పర్మినెంటీకరణలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఏఐటీయూసీ తరపున మొదటి వేజ్ బోర్డు నుంచి ఆరో వేజ్ బోర్డు వరకు పర్మినెంట్ సభ్యుడిగా పనిచేసి కార్మికులకు అనేక హక్కులు సాధించారని గుర్తుచేశారు.కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కామ్రేడ్ కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఆవుల రవికుమార్, పిట్ సెక్రటరీలు మోటపలుకుల మహేందర్, సెగ్గం శంకర్, తాళ్లపల్లి నారాయణ, వెంకటేష్, నాయకులు బొంత రాజు, అక్రం, సాదరి రమేష్, అనిల్, లక్ష్మయ్య, గన్ను మల్లేష్, శ్రీనివాస్, కిషోర్, శ్రీధర్, రాజ్‌కుమార్, రాజేంద్రప్రసాద్‌తో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు

# ఫీజు బకాయిల విడుదల కోసం చలో ఇందిరా పార్క్ ధర్నా విజయవంతం చేయాలి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 జనం సాక్షి** :ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని నేడు జరగబోయే చలో ఇందిరాపార్క్ ధర్నాను విజయవంతం చేయాలని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కుల చారి పిలుపునిచ్చారు.ఆదివారం బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న చలో ఇందిరా పార్క్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ ఎప్పటికీ పోరాటం చేస్తుందని, ప్రభుత్వం సమస్యను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని దినేష్ పటేల్ కులచారి హెచ్చరించారు .ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం నిర్వహిస్తున్న ఈ పోరాటానికి జిల్లా నుంచి



బీజేవైఎం నాయకులు, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థుల హక్కుల కోసం యువమోర్చా ముందుండి పోరాడుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఆమంద్ విజయ్ కృష్ణ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకార్ లక్ష్మి నారాయణ, నాగోల్ల లక్ష్మీ నారాయణ,ఎస్ టి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బిళోజి నాయక్, ఎస్ సి మోర్చా అధ్యక్షులు పురుషోత్తం,బీసీ మోర్చా అధ్యక్షులు బొబ్బిలి వేణు గోపాల్,కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుపతి రెడ్డి,కార్పొరేటర్లు బెల్లల్ శశాంక్,గిరిబాబు, అర్జున్ రెడ్డి, రాకేష్, రాజ్ గణేష్,ఆనంద్, ఆనంద్ రావు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# గోదావరిఖని సింగరేణి ఏరియా అస్పత్రిలో డయాలసిస్ బెడ్స్ పెంచాలి

**గోదావరిఖని, జనంసాక్షి** : సింగరేణి ఆర్జీ వన్ గోదావరిఖని ఏరియా అస్పత్రిలో రోగులకు సరిపడే డయాలసిస్ యూనిట్లు సరిపోక కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సింగరేణి అస్పత్రికి సిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ వచ్చిన సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక అధ్యక్షులు అయిత శివ, గౌరవ అధ్యక్షులు మద్దెల దినేష్ కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా గోదావరిఖని, భూపాలపల్లిలో మాత్రమే డయాలసిస్ యూనిట్లు ఉన్నాయని, బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, 8వ కాలని, సెంటినరి కాలనీ ల నుండి ప్రతిరోజూ వందలాది కిడ్నీ పేషెంట్లు వస్తున్నా, ఉన్న 5 మిషన్లు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 12 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డయాలసిస్ యంత్రాలు తరచూ రిపేర్ కావడం వల్ల పేషెంట్లు అనేక అవస్థలు పడుతున్నారని సి ఎం ఓ దృష్టికి తీసుకెళ్లారు. పారిశ్రామిక కాలుష్యం వల్ల కిడ్నీ వ్యాధులకు గురవుతున్న కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు సరైన నాణ్యతమైన వైద్యం అందించడం యాజమాన్య బాధ్యత అని





పేర్కొన్నారు.గుండె జబ్బులకు ట్రీట్మెంట్ ఇవ్వొచ్చు కానీ డయాలసిస్ చేయించుకోకపోతే కిడ్నీ పేషెంట్లు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఆర్జీ -1 లోని గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో డయాలసిస్ బెడ్స్ మరియు మిషన్ల సంఖ్యను 10 వరకు పెంచాలని, 12 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన పాత డయాలసిస్ యంత్రాలను వెంటనే మార్చాలని, సింగరేణి సి.ఎస్.ఆర్ నిధులు, డి.ఎం .ఎఫ్.టి నిధులను ఇతర ప్రాంతాలకు తరలించకుండా సింగరేణి కార్మికుల ఆరోగ్యం కోసం ఖర్చు పెట్టాలని కోరామన్నారు.సింగరేణి లో 40 ఏళ్ళుగా రక్తాన్ని చెమటగా మార్చి సంస్థకు కోట్లాది లాభాలు తెచ్చిన కార్మికుల ఆరోగ్యాలని నిర్లక్ష్యం చేయవద్దని, త్వరితగతంగా కార్మికుల, ఉ కుటుంబ సభ్యుల సౌకర్యర్థం కొరకు నూతన డయాలిసిస్ యంత్రాల ను అమర్చాలని కార్మికుల ప్రాణాలు కాపాడాలని కోరమన్నారు. అనంతరం సీఎంఓ మాట్లాడుతూ త్వరలో నూతన డయాలిసిస్ యంత్రా లు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# పెంచిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 జనం సాక్షి** :నిత్యావసర ధరల్ని పెంచి మోడీ ప్రజల్ని వంచించారని,పెంచిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) జిల్లా ఉపాధ్యక్షురాలు వి సత్తెవ్వ, సహాయ కార్యదర్శి పి రమ లు డిమాండ్ చేశారు.పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను నిరసిస్తూ ధర్పల్లి మండల కేంద్రం లో ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ)నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) జిల్లా ఉపాధ్యక్షురాలు వి సత్తెవ్వ, సహాయ కార్యదర్శి పి రమ లు మాట్లాడుతు నిత్యావసర సరుకుల ధరలు అధికంగా పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజల పై కేంద్ర ప్రభుత్వం మోయలేని భారాలను మోపుతుం దని తీవ్రంగా విమర్శించారు.ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా పెంచడం వల్ల ఎరువులు, నిత్యావసర సరుకుల ధరలు అధికంగా పెరిగిపోతున్నాయి. దీని వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలపై మరియు సన్న చిన్నకారు రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బ తీసేవిధంగా ధరల పెరుగుదల కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం





పట్టించుకోవడం లేదని విమర్శించారు. సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మరోవైపు ప్రజల పై భారాలు మోపడం అవకాశవాద రాజకీయాలకు ధ్వంద ప్రమాణాలకు నిదర్శనమని అన్నారు. కార్పొరేట్ కు అనుకూలంగా విధి విధానాలను రూపొందిస్తూ సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు అందుకు వ్యతిరేకంగా పనిచేస్తు ఉన్నయి. ధరలు పెరగటంతో నెలవారి ఖర్చులు గణనీయంగా పెరిగాయని, ధరల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి ఆర్ పుష్పలత, సిరికొండ, ధర్పల్లి మండల కమిటీ అధ్యక్షులు బి లావణ్య, ప్రధానకార్యదర్శి ఇ జమున, మండల నాయకులు జి ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌జీ 1 ఏరియా స్పోర్ట్స్ కమిటీ నియామకం

**గోదావరిఖని, జనంసాక్షి** :సింగరేణి రామగుండం ఏరియా 1లో 2026 27 సంవత్సరానికి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ కమిటీని నియమించారు.కమిటీ అధ్యక్షులుగా జీఎం డి. లలిత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్‌గా కె. చంద్రశేఖర్, చీఫ్ కో–ఆర్డినేటర్‌గా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, గౌరవ కార్యదర్శిగా గుర్రం హనుమంత రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం. నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్‌గా గండ్ల రాజయ్య నియమితులయ్యారు.కబడ్డీ, ఫుట్‌బాల్, హాకీ, క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, చెస్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్ తదితర క్రీడలకు కెప్టెన్లను కూడా నియమించారు.ఆర్‌జీ--1 ఏరియాలో క్రీడలను మరింత ప్రోత్సహించి, క్రీడాకారులు ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరిచేలా కృషి చేయనున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ నిరసన



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 06(జనంసాక్షి )**కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఇల్లంతకుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని, ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు చెవిలో పూలు పెట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎండీ సాదుల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కునబోయిన రఘు, వార్డు సభ్యులు కొట్టే ప్రమీల వెంకన్న, దయ్యాల శ్రీలత మహేష్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ దొంతుల శంకర్, సోషల్ మీడియా అధ్యక్షులు నవీన్, మాజీ వార్డు సభ్యులు భాస్కర్, మామిడి తిరుపతి, నర్సయ్య, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సతీష్, పరశురాములు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ఆపిల్ కిడ్స్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి** : శ్రీ ఆపిల్ కిడ్స్ స్కూల్ యాజమాన్యం ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గోపిక శ్రీకృష్ణుడి వేషధారణలతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ ప్రిన్సిపాల్ సునీత రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్ చిదురాల నాగరాజు, నాయకులు తిప్పారపు శ్రీనివాస్, బాలరాజు కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ని, ఆయన కేవలం దేవుడు మాత్రమే కాదు – ఒక మంచి స్నేహితుడు, ఒక గొప్ప నాయకుడు, ఒక మార్గదర్శి అని, చిన్న కృష్ణుడిగా: అల్లరి చేస్తూ, వెన్న దొంగిలిస్తూ, అందరినీ నవ్విస్తూంటాడని అన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలున్నా, చిన్నపిల్లాడిలా నవ్వుతూ ఉండాలని చిన్ని కృష్ణుడి అవతారం అంటారు. ప్రేమకు, ధర్మానికి, స్నేహానికి కృష్ణుడు ప్రతిరూపం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ లు అరుణ, పర్వాన, సుస్మిత, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా ముల్కల మల్లేశం



**గన్నేరువరం, సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** హైదరాబాద్ లోని గాంధీభవన్ లో జరిగినటువంటి రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశంలో గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన ముల్కల మల్లేశం ని ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ముల్కల మల్లేశం మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ కి, జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఎస్సీ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడతానని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసి, పార్టీ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

## పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చు

**గోదావరిఖని, జనంసాక్షి** ;రామగుండం తబిత ఆశ్రమంలో చిన్నతనం నుంచే పెరిగి, అక్కడ నుండి విద్యాభ్యాసం కొనసాగించిన వాన రాశి సంధ్యా ఇటీవల విడుదలైన నీట్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మెడిసిన్ సీటు సాధించడం ఎంతో అభినందనీయమని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి అన్నారు సంధ్య సాధించిన ఈ విజయంపై తాను ఎంతో గర్వపడుతున్నానని, ఎంతో సంతోషంగా ఉందని పేర్కొంటూ ఆమెకు హృదయపూర్వక అభినం దనలు, శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థి సంధ్యను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివితే జీవితంలో అద్భుతమైన విజయా లను సాధించవచ్చని అన్నారు.అదేవిధంగా సంధ్యను ప్రోత్సహించి, ఆమె ఉన్నత చదువుల కోసం నిరంతరం అండగా నిలిచిన తబిత ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ కు కందుల సంధ్యారాణి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆశ్రమంలో ఇప్పటికే ఎంతోమంది పిల్లలకు వివిధ అవకాశాలను అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్ ను అభినందించారు. భవిష్యత్తులో తబిత ఆశ్రమంలోని ప్రతి విద్యార్థికి మరిన్ని అవకాశాలు లభించి, వారు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు.సంధ్యకు మరోసారి హృదయపూర్వక అభినం దనలు మరియు ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజే స్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో చిలువేరు కుమార్,వంశీ, సింగారం శ్రీకాంత్ ,అనగంటి యశ్వంత్, దుర్గా జ్ఞానేశ్వర్, బోనగిరి వీరయ్య, దుర్గా గంగు, అనగంటి సుమంత్, సాగర్ సుశాంత్, సునాని లలిత్ తదితరులు పాల్గొన్నారు.

## మాచనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ



**జమ్మికుంట, సెప్టెంబర్ (జనం సాక్షి):**జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్స్ కాపీలను శనివారం గ్రామ సర్పంచ్ పర్లపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కలిసి పదిమంది ఇల్లు లేని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పర్లపల్లి విజయకుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కూడా నిరుపేదలుగా అండగా ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాచనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి రవీందర్ రావు, వేల్పుల ప్రశాంత్, గుర్రపు సంపత్ రెడ్డి, ముష్కె సదానందం, ఇటిక్యాల సదానందం, వేల్పుల గణేష్, రంజిత్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# 1000రోజుల పాలన పై ధ్వజమెత్తిన సిపిఐ

**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి అక్రమాల పైన సిబిఐ, ఈడీకి ఫిర్యాదు చేయడం జరిగిందని సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య, సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ అన్నారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు వచ్చిన 16కోట్ల స్టాంపు డ్యూటీ నిధులను దారి మళ్లించి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు కేటాయించి వాటిని ఎవరు టెండర్ వేయకుండా ఏడుగురు కాంట్రాక్టర్లకు మాత్రమే ఆ కాంట్రాక్టులను అప్పగించి 75-77 రూపాయలకే పనిని 99 రూపాయలకు టెండర్ ఖరారు చేసి దాదాపు 22% నిధుల అవినీతికి పాల్పడడం జరిగిందని అంతేకాకుండా జరిగిన యుజిడి పనుల్లో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా జరిగిన దీనిపైన చర్యలు తీసుకోకపోవడం నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ సిబిఐలి అలాగే ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఈ డి లకు జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్టుగా తెలిపారు. రామగుండం కార్పొరేషన్ లో స్థానిక కాంట్రాక్టర్ల కడుపులు కొడుతూ ప్రతి పనిని హైదరాబాదులో ఖరారు చేసి 10 నుండి 12% కమిషన్ తీసుకొని స్థానిక ఎమ్మెల్యే హైదరాబాద్ కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్తున్నారని ధ్వజమెత్తారు రామగుండం కార్పొరేషన్ లో ప్రతి కాంట్రాక్టుకు ఇంత అని చెప్పి కమిషన్ ఫిక్స్ చేసిన తర్వాతనే కాంట్రాక్టులు కాంట్రాక్టర్లకు ఇవ్వడం జరుగుతుందని ఆరోపించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో జరిగిన అవినీతే మీ నీతికి నిలువుటద్దమని వారన్నారు. రక్షకుడిగా ఉంటాను అన్న ఎమ్మెల్యే లిరామగుండం ప్రజలను రక్షించకున్నా దయచేసి వారిని భక్షించకం డిలి అని కోరారు ఈడి, సిబిఐకి ఫిర్యాదు చేసిన తరుణంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ ఆ ఏడు ప్యాకేజీలకు సంబంధించిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా వాళ్లను బ్లాక్లిస్టులో పెట్టాలని, నాణ్యత ప్రమాణాల పైన చర్యలు తీసుకో వాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాల యాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరిం చారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, నగర నాయకులు శనిగరపు చంద్రశేఖర్ వీసుధీర్ కుమార్, సాధుల శివ, పోతరాజు దితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులపై వేధింపులు ఆపాలి

**గోదావరిఖని, గోదావరిఖని:**సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్), బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన హోరు మిన్నంటింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ ఆర్జీ-1 ఏరియాలోని జిడికే 2,2ఏ ఇన్క్లైన్ వద్ద ఈ నిరసన ధర్నా చేపట్టారు. వడ్డేపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్మికులపై జారీ చేసిన ఛార్జ్ షీట్లు, సస్పెన్షన్లు, డిస్మిసల్స్ వెంటనే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి రికార్డుల్లో పెండింగ్లో ఉన్న మారుపేర్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని, కారుణ్య మరియు డిపెండెంట్ ఉద్యోగాల నియామకాలను పునరుద్ధరించాలని కోరారు. ఖాళీల ఆధారంగా అర్హులైన కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలని, 60 ఏళ్లు దాటిన వారికి బకాయిలతో కూడిన పింఛన్ మంజూరు చేయడంతో పాటు క్రమం తప్పకుండా మెడికల్ బోర్డులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడుస్తున్నా కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన 250 గజాల ఇండ్ల స్థలాలు, 100 శాతం ఇన్వాలిడేషన్ ఉద్యోగాలు, ఇన్కమ్ టాక్స్ మినహాయింపు వంటి వాగ్దానాలను పూర్తిగా విస్మరించి కార్మికులను మోసం చేశారని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ పాలనలో 19,000 మందికి ఉద్యోగాలు కల్పించడమే కాకుండా, మెడికల్ కాలేజీల్లో కార్మికుల పిల్లలకు 5 శాతం కోటా ఇచ్చామని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కొత్తగా ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా, కార్మికులను వేధిస్తూ సస్పెన్షన్లు, ఛార్జ్ షీట్లతో తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదని, పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదాసి రామ్మూర్తి, నూనె కొమరయ్య, ఉప్పులేటి తిరుపతి, మీస రాజు తదితరులు పాల్గొన్నారు.

# రసమయి అనుచిత వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్

**గన్నేరువరం, సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ పై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ ఆదివారం గన్నేరువరం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో రసమయి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి అనిల్, కాంగ్రెస్ నాయకులు అలువాల కోటి మాట్లాడుతూ రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై రాజకీయ విమర్శలు





చేయకుండా ఆయనపైన, ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఎమ్మెల్యే స్వగ్రామం పచ్చునూరులో అక్రమంగా 20 ఎకరాల భూమి సంపాదించి వాటిలో ఫామ్ హౌస్ కడుతున్నారని రసమయి చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని వారు పేర్కొన్నారు. రసమయి బాలకిషన్ రాజకీయాల్లోకి రాకముందే 2006లో 14 ఎకరాల భూమి కలిగి ఉన్నారని వారు చ. నిరూపిస్తే రసమయికి ఆ మెడికల్ కాలేజీని అతని పేరిట రాసిస్తానని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేసిన ప్రకటనను వారు ఈ సందర్భంగా ఉటంకించారు. అధికారం కోల్పోయా క రసమయి పిచ్చోడిగా మారి అసందర్భ ప్రేలాపన లు చేస్తున్నారని వారు విమర్శించారు. ఇకముందు ఎమ్మెల్యే కుటుంబం జోలికి వస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరి ంచారు. చెరువుల్లోకి కొత్తనీరు వచ్చినపుడు గోండ్రి కప్పలు అరుస్తున్న మాదిరిగా రసమయి పిచ్చి పిచ్చిగా అరుస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. గోచి గొంగడి వేసుకుని అడుక్కున్న చరిత్రను మరిచిపో యి రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంప ల్లిని అడుకుంటున్నారంటూ ఆరోపణ చేయడాన్ని వారు తప్పుపట్టారు. ఆరోపణలు చేసేముందు వాస్తవ పరిస్థితులను నిర్ధారించుకోవా లని ఆయన సూచించారు. ఇప్పటికైనా రసమయి తన తీరు మార్చుకోవాలని లేకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరిం చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కటకం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్కూరి అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బుర్ర మల్లేశం, దొగ్గలప్రదీప్,దేశరాజుఅనిల్,తదితరులపాల్గొన్నారు.

# కూలిపోయిన స్మశానవాటిక పట్టించుకునే నాథుడే లేడు



**సిరికొండ, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):**గతేడాది కురిసిన భారీ వర్షాలు, వరదలకు దెబ్బతిన్న గడ్కోల్ గ్రామంలోని స్మశానవాటిక నేటికీ పునర్నిర్మాణానికి నోచుకోక దయనీయంగా మారిందని బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాజిరెడ్డి జగన్ పిలుపు మేరకు ఆదివారం గడ్కోల్ గ్రామ బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో స్మశానవాటిక, పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మృతులకు చివరి గౌరవం కల్పించే స్మశానవాటికను కూడా పట్టించుకోక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమ న్నారు. . గ్రామ ప్రజలకు అత్యవసరమైన స్మశానవాటికను వెంటనే పునర్నిర్మిం చి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని కూడా నాయకులు పరిశీలించారు. నిర్వహణ, సంరక్షణ లేక పల్లె ప్రకృతి వనం నిర్లక్ష్యానికి గురవు తోందని వారు ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనాలు ఇలా నిరుపయోగ ంగా మారడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పల్లె ప్రకృతి వనాన్ని పునరుద్ధరించి, మొక్కల సంరక్షణతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైవాతావ ణం కల్పించాలని కోరారు.గడ్కోల్ గ్రామ ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి స్మశానవాటికను పునర్నిర్మించడంతో పాటు పల్లె ప్రకృతి వనాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గడ్కోల్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో ఘనంగా 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో సంబరాలు ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అనంతరం బాణాసంచా, డీజే సాంగ్స్ నడుమ నాయకులు, కార్యకర్తలు నృత్యాలు చేశారు. 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు చేయూత పింఛన్లు ఇస్తున్నామని,ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ. 3500 కోట్ల ప్రయాణాలకు ప్రభుత్వం రూ. 11,000 కోట్లు ఆర్టీసీకి చెల్లించింది. రూ. 500 కే గ్యాస్ సిలిండర్, 25 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ 10 ఏళ్లలో 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పుకుంటోంది, మేము 1000 రోజుల్లోనే 70 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, మిగిలిన ఖాళీలకు నోటిఫికేషన్లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురుమల్ల శ్రీనివాస్, ఒడితెల ప్రణవ్, గడ్డం విలాస్ రెడ్డి, ఉప్పుల అంజని ప్రసాద్, సిరాజ్ హుస్సేన్, మల్లికార్జున రాజేందర్, గంట శ్రీనివాస్, పర్వత మల్లేశం, సరిల్ల ప్రసాదు, బుచ్చిరెడ్డి, మడుపు మోహన్ చింతల కిషన్, కామ్రెడ్డి రాంరెడ్డి, మూల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్త నాయకులు, కార్యకర్తలు త దితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :ఉపాధ్యాయులు సమాజంలో మార్పు తీసుకురావ డానికి నాంది పలుకుతారని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేశక్తి వారికే ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఉపాధ్యాయ దినోత్సవం, "భారతరత్న" డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యాసంస్థలు కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్, భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో, మంకమ్మ తోటలోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ లో, వావిలాలపల్లిలోని టైనీ టాట్స్ లో, అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స కిసాన్ నగర్ లోని అల్ఫోర్స్ స్కూల్ లో, విద్యారణ్యపురిలోని అల్ఫోర్స్ కిడ్స్ జీ లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. వేడుకల ప్రారంభోత్సవానికి ముందు వారు ప్రాంగణాల్లో ఏర్పాటు చేసినటువంటి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో మార్పు ఉపాధ్యాయుల తోటే సాధ్యమని, వారు విద్యార్థులను అన్ని రంగాలలో ముందంజలో నిలపడానికి కృషి చేస్తారని, వారు లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతదేశ రెండో రాష్ట్రపతిగా విశిష్టమైన సేవలను అందించారని, వారి సేవలకు గుర్తింపు గాను భారతదేశ అత్యున్నత పురస్కారమైన "భారత రత్న"ను ప్రధానం చేశారని విద్యార్థులు అందరూ వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని వారు అవలంబించిన బోధనా విధానం నేటికీ ఆచరణలో ఉండడం వారి అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. వేడుకలలో భాగంగా పాఠశాలల్లో సెల్ఫ్ గవర్నమెంట్ డే నిర్వహించి విద్యార్థులకు బోధించే అవకాశం అందించి వేడుకలకు వన్నె తెచ్చారు.అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. విద్యారంగానికి విశేషంగా కృషి చేయడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులను అత్యుత్తమ స్థానాలలో స్థిరపరుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న నరేందర్ రెడ్డి ని ఉపాధ్యాయులందరూ ఆప్యాయతతో సత్కరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా గురువే లోకం, గురువు లేని లోకాన్ని ఊహించలేము, గురు బ్రహ్మ గురు విష్ణు, తదితర నృత్య ప్రదర్శనలు ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఆల్ఫోర్స్ చైర్మన్ సన్మానించారు. ఈ వేడుకలలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6( జనం** సాక్షి)తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారిని ఆదివారం కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి మూలవి రాట్‌ను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆమెకు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశా రు.దర్శనం అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కృపాకటాక్షాలతో కామారెడ్డి పురపాలక సంఘ పరిధిలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, కామారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సంపత్ కుమార్, బీసీ సంఘం అధ్యక్షులు నీల నాగరాజు, పోచమ్మల శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2026లోస్థానం సంపాదించిన సాధన స్కూల్ విద్యార్థి హరుష్



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** కరీంనగర్ పట్టణానికి గర్వకారణంగా నిలిచిన సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థి పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న టి. హరుష్ ప్రతిష్టాత్మక ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ - 2026లో తన స్థానాన్ని సంపాదించారు. . ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. సి.హెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఇది మా సాధన కుటుంబానికి ఎంతో గర్వకారణమని, మన భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుతూ హరుష్ సాధించిన ఈ విజయం మిగతా విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, హరుష్ కు అతని తల్లిదండ్రులకు నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హరుష్ ను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# రుద్రంగి మండలంలో మానవత్వం చాటుకున్న ఎస్ఐ మోతి రామ్



రుద్రంగి, సెప్టెంబర్ 6 (జనం సాక్షి)రుద్రంగి మండల కేంద్రంలోని ఉమ్మడి మానాల బడి తండా గ్రామంలో మానవత్వం చాటుకునే ఘటన చోటు చేసుకుంది.అదే గ్రామానికి చెందిన వికలాంగుడైన గుగులోత్ తిరుపతి (ఇతనికి రెండు కాళ్లు లేవు) పై అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు.వికలాంగుడైన తన ఇంటికి వచ్చి ఫిర్యాదు తీసుకుని, ధైర్యం చెప్పిన ఎస్ఐ మోతి రామ్ కు బాధితుడు తిరుపతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.పోలీసులు ఇలా బాధితుల వద్దకే వచ్చి న్యాయం చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దాడికి పాల్పడిన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# మార్షల్ ఆర్ట్స్‌లో సత్తా చాటిన విద్యార్థులకు సన్మానం



సదాశివనగర్ సెప్టెంబర్ 6 (జనంసాక్షి): సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన అయిండ్ల లితున, విరాజ్ హర్షలు మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన సందర్భంగా ఆదివారం సదాశివనగర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కాలాలి సాయగౌడ్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలాలి సాయగౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడలు, ఆటపాటలు, నృత్యం వంటి రంగాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన అయిండ్ల శ్వేత--రాజుల కుమార్తె అయిండ్ల లితున హైదరాబాద్ ఇండోర్ స్టేడియంలో జరిగిన మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్‌తో పాటు సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయమన్నారు. అలాగే భారత్ ఆర్ట్స్ అకాడమీ నృత్యకారులతో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించడం ద్వారా లితున జిల్లాకు, మండలానికి, గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చిందన్నారు. విరాజ్ హర్ష కుంపు పోటీల్లో గోల్డ్ మెడల్, బ్రాంజ్ మెడల్ సాధించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి పలువురికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఉప్పల్వాయి సంధ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మణ్, , అస గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో పారిశుద్ధ్యం పడకేసింది



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 (జనం సాక్షి)కామారెడ్డి నియోజకవర్గం భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను ఎత్తిచూపుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్, ముజీబొద్దీన్‌లు గ్రామంలోని రోడ్లను స్వయంగా శుభ్రం చేస్తూ, రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజల దృష్టికి తీసుకువచ్చేందుకే ఈ వినూత్న నిరసన చేపట్టినట్లు వారు తెలిపారు. గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 'పల్లె ప్రగతి' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో కనీస పారిశుద్ధ్య సౌకర్యాలు కూడా సక్రమంగా అందడం లేదని విమర్శించారు. రోడ్లపై చెత్త పేరుకుపోవడం, పారిశుద్ధ్య నిర్వహణ లోపించడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య వ్యవస్థను వెంటనే మెరుగుపరచాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే తమ ఉద్దేశమని వారు తెలిపారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్



రుద్రంగి, సెప్టెంబర్ 6 (జనం సాక్షి)రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం ప్రహ్లాద పర్వతంపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆది శ్రీనివాస్ కు ఆలయ కమిటీ ఛైర్మన్ సామ మోహన్ రెడ్డి, ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తన మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రజల సుఖసంతోషాల కోసం , ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు .దర్శనానంతరం ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్ కు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ చేలకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ మండల అధ్యక్షుడు గంగా నరసయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి తూమ్ జలపతి, మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, దేవస్థానం ఛైర్మన్ సామ మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్, మాజీ దేవస్థానం ఛైర్మన్ కొమురే శంకర్, నాయకులు తర్రె మనోహర్, కేసిరెడ్డి నర్సిరెడ్డి అక్కెనపల్లి శ్రీనివాస్, పల్లి గంగాధర్, దాసరి గంగా రాజం, రాజేందర్, వార్డు సభ్యులు కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు

## పల్లె ప్రకృతి వనాన్ని గాలికొదిలేశారు




చిన్నవాల్గొట్, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రూరల్ ఇంచార్జి జగనన్న పిలుపు మేరకు చిన్నవాల్గొట్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్మశానవాటిక, పల్లె ప్రకృతి వనాన్ని ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనం నిర్వహణపై బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో పంచాయతీ పాలనకు ప్రాధాన్యతనిస్తూ పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని వారు తెలిపారు. ప్రస్తుతం పల్లె ప్రకృతి వనాలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని, నిర్వహణ లేక అవి నిరుపయోగంగా మారుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ గంగారెడ్డి,మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజు, ప్రశాంత్‌రెడ్డి, లింబాద్రి, అరవింద్, విజయ్, ముస్తఫా, గంగాధర్, సంతోష్, కాంతారెడ్డి, శ్రీనివాస్‌తో పాటు గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల వ్యవసాయ విధ్వంసంపై బీఆర్ఎస్ రైతు గర్జన



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 (జనం సాక్షి)కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తాడ్వాయి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముజ్జీబొద్దీన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో తాడ్వాయి శబరిమాత ఆలయం నుంచి పాత బస్‌స్టాండ్ చౌరస్తా వరకు భారీ రైతు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల హక్కులు, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.

## రుద్రంగిలో పోలీసుల అవగాహన సదస్సు



రుద్రంగి, సెప్టెంబర్ 6 (జనం సాక్షి)మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం ఎస్సై మోతీరామ్ ఆధ్వర్యంలో యువతకు, గ్రామ స్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని లింకులు క్లిక్ చేయవద్దని, మోసం జరిగితే 1930కు ఫోన్ చేయాలన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడితే చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు

# పారమిత విద్యాసంస్థలలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**కరీంనగర్ క్రైమ్, సెప్టెంబర్ 06 ( జనంసాక్షి )** : పారమిత విద్యాసంస్థలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి ఇట్టి వేడుకలను పారమిత పాఠశాలల అధినేత ఈ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి చేసి ప్రారంభిచారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు మంత్ర ముగ్ధులను చేశాయి. ఇట్టి కార్యక్రమంలో ప్రసాదరావు మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనది దేశ భవిష్యత్తును మార్చే ఒకే ఒక్క శక్తి ఉపాధ్యాయునిదే. మనం ఈ వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నాం. మన కర్తవ్యాన్నిగుర్తుంచుకుని, దానికి అనుగుణంగా అడుగులు వేసుకుంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలి అని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయ ఉపాధ్యాయులుగ విదులు నిర్వర్తించారు. ఈ విధంగా అనుభవాలు పంచుకుంటూ ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రాధాన్యతను, విలువలను వారి మాటల్లో పంచుకున్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు భారతదేశంలోని ప్రైవేట్,ప్రభుత్వ ఉపాధ్యాయులందరికీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, శ్రీకర్, బాలాజీ, ప్రశాంత్, కవితాప్రసాద్, శర్మిష్ఠ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగేపల్లి మెయిన్ రోడ్డు నుండి స్వర్ణవల్లి, వెంకటాపూర్ రోడ్డుకు రూ.11. 72 కోట్లు మంజూరు



**మంథని, సెప్టెంబర్ 06, (జనంసాక్షి):** మంథని మండలంలోని నాగేపల్లి మెయిన్ రోడ్డు నుండి స్వర్ణవల్లి, వెంకటాపూర్ వరకు గల రోడ్డు నిర్మాణానికి సింగరేణి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) నిధుల నుండి రూ. 11 కోట్ల 72 లక్షల నిధులు మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంజూరు కావడం పట్ల గ్రామస్తులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్థుల కోరిక మేరకు ఈ రోడ్డుకు ఇరువైపులా వీధి దీపాలు పాటు ప్రతి ఇంటికి త్రాగునీటి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారని గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం నాగేపల్లి మెయిన్ రోడ్డు వద్ద మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుమ్మడి సమ్మయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మంథని సత్యం, మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ , మాజీ ఎంపీటీసీ బానయ్య, మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి , కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, కొండ మహేందర్, మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, పర్శవేన మోహన్ యాదవ్, తోపాటు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుడు గీకురు రవీందర్ మృతి తీరని లోటు



**చిగురుమామిడి సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** గత నాలుగు రోజుల క్రితం మృతి చెందిన మాజీజెడ్పిటిసి,ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు గీకురు రవీందర్ కుటుంబాన్ని ఆదివారం బీఆర్ఎస్ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ లు పరమర్శించారు.వారి కుటుంబ సభ్యులను కలిసి తీవ్ర దిగ్భ్రాంతిని, తమ గాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అద్భుతమైన పోరాట పటిమ కలిగిన ఒక నికార్సైన బీసీ నాయకుడిని, తెలంగాణ ఉద్యమకారుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రం ఏర్పడే వరకు రవీందర్ అలుపెరగని పోరాటం చేశారని వారు గుర్తుచేశారు.తెలంగాణ కోసం అంతగా శ్రమించిన రవీందర్ కు కనీసం ఉద్యమకారుల పెన్షన్ కూడా అందకపోవడం విచారకరమన్నారు.స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తక్షణమే స్పందించి,రవీందర్ కుటుంబానికి రూ. 50లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఉద్యమకారుల కుటుంబాన్ని సంరక్షించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వంపై,ముఖ్యంగా మంత్రిపై ఉందని బీఆర్ఎస్,బీఎస్పీ పార్టీల పక్షాన వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇరు పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షుని సన్మానం



**బోధన్, సెప్టెంబర్ 6 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా స్థాయిలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పీఆర్టీయూ) ఉపాధ్యాయ సంఘంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా బోధన్ పట్టణానికి చెందిన వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు ఎంబెల్లి శంకర్ ఎన్నిక కావడంతో బోధన్ పట్టణ వీరశైవ జంగమ లింగాయత సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పీఆర్టీయూ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఎంబెల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎంబెల్లి శంకర్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, విద్యారంగ అభివృద్ధికి మరింత సేవలందించాలని ఈ సందర్భంగా పలువురు సంఘ ప్రముఖులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ రాష్ట్ర నాయకులు జిల్లా అధ్యక్షులు, న్యాయస్థాన బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు దేశాయ్, పట్టణ లింగాయత్ సమాజ అధ్యక్షులు, ఏక చక్ర శివాలయాభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మణరావు పటేల్, మాజీ కౌన్సిలర్ కర్నే హనుమంతరావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఎంబెల్లి గంగారాం, జంగమ సమాజం జిల్లా కన్వీనర్, ఆర్ యుపిపిఎస్ ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు పురాణే అజయ్ ఎస్వి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రవి పటేల్ తదితర పలువురు ఉపాధ్యాయులు, సమాజ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హామీల అమలుపై నిరసన



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 06(జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ దొంతినేని చంద్రారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విఫల పాలనపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలని 420 హామీలని ఆశ చూపి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఏది కూడా అమలు కాలేవని విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.నేడు ఈ కాంగ్రెస్ పాలనలో గ్రామ అభివృద్ధి పూర్తిగా కుంటిపడిందని, గ్రామపంచాయతీలకు నిధులు లేక అభివృద్ధి జరగడం లేదని,కనీసం అప్పుడు కేసీఆర్ ఇచ్చిన మిషన్ భగీరథ ఇంటింటి నల్ల నీరు కూడా ఇప్పుడున్న ప్రభుత్వం సరిగా సరఫరా చేయడం లేదని,కొత్త బోర్లకు తాగునీటి కోసం నిధులు లేక ఎక్కడికక్కడ పల్లెలు మొత్తం ఆగమైతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యాన్ని సైతం లెక్కచేయక ప్రజల కోసం పోరాటంలో మాజీ ఎమ్మెల్యే



**గోదావరిఖని , సెప్టెంబర్ 06(జనం సాక్షి)** గత మూడు రోజుల నుండి తీవ్రమైన వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నప్పటికీ, నాయకుడి బాధ్యతే ముందని భావించారు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. సొంత ఆరోగ్యం కంటే ప్రజల హక్కులు, పార్టీ పిలుపే ముఖ్యమని నమ్మి ఆటో కార్మికుల సమస్యలపై నిర్వహించిన ర్యాలీలో ఆయన నేరుగా పాల్గొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ప్రచార వాహనంపై నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ గళమెత్తారు. ఈ పోరాట సమయంలో ఆరోగ్యం క్షీణించి తీవ్ర అస్వస్థతకు గురైనప్పటికీ, ఆయన చూపిన చొరవను పార్టీ శ్రేణులు కొనియాడుతున్నాయి. ప్రస్తుతం ఆయన మంచిర్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఆయన త్వరగా కోలుకోవాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నారు.

## రంగరావుపల్లి సర్పంచ్ కి మణిరత్న అవార్డ్ పురస్కారం



**గంగాధర సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** పద్మశాలియులు వివిధ రంగాలలో ప్రతిభను కనబరిచిన విశిష్ట వ్యక్తులకు అందించే కొండ లక్ష్మణ్ బాపూజీ మణిరత్న అవార్డ్ పురస్కారానికి మండలంలోని రంగరావుపల్లి గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య ఎంపికైనారు .అవార్డుల ప్రధానోత్సవం హనుమకొండలో నేతన్న టీవి మొదటి వార్షికోత్సవం మరియు స్వరాజ్ న్యూస్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున పద్మశాలియులు వివిధ రంగాలలో ప్రతిభను కనబరిచిన విశిష్ట వ్యక్తులను కొండ లక్ష్మణ్ బాపూజీ "మణిరత్న" అవార్డ్ పురస్కారాలకు ఎంపిక చేయడమైనది మణిరత్న అవార్డు ఎంపిక చేసినందులకు సర్పంచ్ దాసరి శంకరయ్య నేతన్న టీవీ స్వరాజ్ న్యూస్ వారికి పద్మశాలీలు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్పెషల్ కంపైన్ డే కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ ఆర్డిఓ జలజ కుమారి




**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):**జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అలాగే ప్రభుత్వ బాలికల పాఠశాలలో “సర్” స్పెషల్ కంపైన్ డే కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించిన పోలింగ్ కేంద్రాలను హుజురాబాద్ ఆర్ డి ఓ జలజ కుమారి పరిశీలించి బి ఎల్ ఓ లకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.సుధాకర్, డిప్యూటీ తహశీల్దార్ శంకర్,గిర్ధావర్ సత్యనారాయణ, జి పి ఓ లు శ్రావణ్,రాజ్ కిరణ్ ,హరీష్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ ట్రస్ట్ చైర్మన్ గా ఎన్నికైన గుర్రం హనుమంత రెడ్డి



**చొప్పదండి, సెప్టెంబర్ 6( జనం సాక్షి):** చొప్పదండి సాయిబాబా ఆలయ ట్రస్టు చైర్మన్గా గుర్రం హనుమంతరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎలక్షన్స్ ఇఫీసర్స్ కటకం భూమయ్య, దూస లక్ష్మినర్సయ్య, గుర్రం రాంరెడ్డి సార్ ప్రకటించారు. సాయిబాబా ఆలయంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో హనుమంత రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మేన్ మాట్లాడుతూ... నన్ను ఏకగ్రీవంగా సహకరించిన ఆలయ ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. వారం రోజులలో మా కమిటి పేర్లను ప్రకటిస్తానని చెప్పారు.ఆలయట్రస్టు సభ్యులు భారి ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఆఫీసర్స్ కు సహాయకులుగా ఆలయట్రస్టు నిర్వహాకులు ఎన్నకల నిర్వహణకు దండెలింగన్న, దూస రాము ఏర్పాటు చేశారు

## జమ్మికుంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా దొగ్గల భాస్కర్ నియామకం



జమ్మికుంట,సెప్టెంబర్ 6 (జనం సాక్షి):జమ్మికుంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన దొగ్గల భాస్కర్ ను నియమిస్తూ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ ఒకలేఖ విడుదల చేశారు.ఈ సందర్భంగా దొగ్గల భాస్కర్ మాట్లాడుతూ తన నియమానికి కృషి చేసిన రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు,మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లిసత్యనారాయణ, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.పార్టీలో నిబద్ధత కలిగిన కార్యకర్తగా నన్ను గుర్తించి నాకు ఈ బాధ్యత అప్పగించారని,వారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని తెలిపారు. .

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ పార్టీ సమరభేరి



**గోదావరిఖని, జనంసాక్షి** :బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ ఆదేశాల మేరకు 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై సమరభేరి కార్యక్రమంలో భాగంగా 5వ రోజు.ఆదివారం రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తిలక్ నగర్ డౌన్ నుంచి ప్రారంభమైన ఆటో ర్యాలీ రమేష్ నగర్ సెంటర్, కళ్యాణ్ నగర్ చౌరస్తా, ప్రధాన లక్ష్మీ నగర్ ఏరియా మీదుగా కొనసాగి, అనంతరం ప్రధాన చౌరస్తాలో ఆటో డ్రైవర్లతో కలిసి భారీ నిరసన చేపట్టడం జరిగింది.ఎన్నికల ముందు హామీలు... అధికారం లోకి వచ్చాక మోసాలు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... ఇంతకాలమైనా ఆ హామీని ఎందుకు అమలు చేయలేదు? ఆటో డ్రైవర్లకు ఇచ్చిన రూ.12 వేల హామీ ఎక్కడ? ఆటో కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా?హామీలు ఇచ్చింది ఓట్ల కోసమేనా? ఇటీవల ఆటో డ్రైవర్లతో జరిగిన చర్చల్లో కూడా ప్రభుత్వం రూ.12 వేల ఆర్థిక సహాయంపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొనడం కాంగ్రెస్ హామీల అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.ఆటో కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది.కాంగ్రెస్ మోసాలను ప్రజల ముందు ఎండగడతాంఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు టీబీజీకేస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, టీబీజీకేస్ అధ్యక్షులు మిరియాల రాజి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు మూల విజయ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు హరీష్ రెడ్డి, కౌశిక పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబుతో నీతి ఆయోగ్ సభ్యుడు డా. వీకే సారస్వత్ భేటీ



**మంథని, సెప్టెంబర్ 06, (జనంసాక్షి)** : నీతి ఆయోగ్ సభ్యుడు డా. వీకే సారస్వత్ ఆదివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సిలికాన్ ఫోటోనిక్స్ రంగంలో ఉన్న అవకాశాలను తెలంగాణ అందిపుచ్చు కునేలా ‘తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్’కు దశలవారీ వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడంపై ప్రధానంగా చర్చించారు. ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ భవిష్యత్ కార్యాచరణ, ఇండియా సెమీకండక్టర్ మిషన్--2.0తో ‘తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్’ను అనుసంధాని ంచేందుకు గల అవకాశాలపై సమీక్షి ంచారు. రాష్ట్రంలో పరిశోధన నుంచి వాణిజ్య స్థాయి తయారీ వరకు సమగ్ర సిలికాన్ ఫోటోనిక్స్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయడం, డిజైన్, పరిశోధన, తయారీ, ప్యాకేజింగ్, టెస్టింగ్, సరఫరా వ్యవస్థలను అనుసంధానించడంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పరిశోధన ఫలితాలను వాణిజ్య పరమైన సాంకేతిక పరిష్కారాలు, ఉత్పత్తులుగా మలిచేలా పరిశ్రమలు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రాబోయే రోజుల్లో అధునాతన ఫోటోనిక్ ప్యాకేజి ంగ్, కో-ప్యాకేజ్డ్ ఆప్టిక్స్ లాంటి తదుపరి తరం సాంకేతికతల్లో తెలంగాణను కీలక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. అందుకు అనుగుణంగా నిపుణులు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలతో కలిసి సమగ్ర కార్యచరణ ప్రణాళికను రూపొందించడంపై ఇప్పటి నుంచే దృష్టి సారించామన్నారు. త్వరలో ఏర్పాటు చేయను న్న ‘సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ క్వాంటం కంప్యూటి ంగ్’లో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచే యాలని. ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటి ంగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే అడ్వైజరీ కౌన్సిల్‌కు నేతృత్వం వహించా లని కూడా కోరారు. ఫోటోనిక్స్ , క్వాంటం కంప్యూటింగ్ లాంటి అభివృద్ధి చెందు తున్న సాంకేతిక రంగాల్లో తెలం గాణ తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని డా.వీకే సారస్వత్ పేర్కొన్నారు. ఈ రంగాల్లో పరిశోధన, ఆవిష్క ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలకు కదిలిన చిగురుమామిడి కార్మికలోకంరణలు, నైపుణ్యాభి వృద్ధి, పరిశ్రమ ల భాగస్వామ్యాన్ని పెంపొందిం చేందుకు తనవంతు సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తానన్నారు. సమావేశంలో ఐటీఈసీ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, కార్పొరేషన్ సీఈవో ఏఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలకు కదిలిన చిగురుమామిడి కార్మికలోకం




**చిగురుమామిడిసెప్టెంబర్ 6 (జనంసాక్షి)**:కరీంనగర్ జిల్లా కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలకు చిగురుమామిడి మండలం నుండి కార్మికులు, నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.ఆదివారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన కార్మికులు స్వచ్ఛందంగా మహాసభల వైపు అడుగులు వేశారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గందె కొమురయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధన, కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం, సంక్షేమ బోర్డు నిధుల మళ్లింపును అరికట్టాలని డిమాండ్ చేశారు .కార్మికుల రక్షణ, సంక్షేమం కోసం కేటాయించిన నిధులను వేరే పనులకు మళ్ళించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత తరుణంలో కార్మిక చట్టాల అమలు,కనీస వేతనాల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంద న్నారు.ఈ చారిత్రాత్మక మహాసభలను విజయ వంతం చేయడం ద్వారా కార్మిక శ్రేణుల్లో కొత్త ఉత్తేజం వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. చిగురుమామిడి మండలం నుండి దాదాపు 150మంది కార్మికులు బస్సుల్లో తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండలానికి చెందిన ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు ఎనగందుల రాజు, గంగు కుమార్ ,పుట్ట మహేష్, పెనుకుల సదానందం, పొన్నం రవి,సంపత్, సుధాకర్,గిరబోయిన సంపత్,వివిధ రంగాల కార్మికులు,మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెగడాపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటా వార్పు



బోధన్, సెప్టెంబర్ 6 ( జనంసాక్షి ) : బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటావార్పు నిర్వహించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి ఆయేషా ఫాతిమా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సారధ్యంలో బోధన్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనించిందని అయితే గత వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో బోధన్ అభివృద్ధికి దూరమైందన్నారు. రైతులను, మహిళలను, విద్యార్థులను, వృద్ధులు, వికలాంగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంకు రానున్న రోజులలో ప్రజలు గట్టి బుద్ధి చెపుతారని ఆయేషా ఫాతిమా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గిర్దవర్ గంగారెడ్డి, బోధన్ మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్, సాలూర మండల పార్టీ అధ్యక్షులు గోగినేని నరసయ్య, నాయకులు నర్సింగ్ రావు, వేణు, కౌన్సిలర్లు గుమ్మల అశోక్ రెడ్డి, మోబిన్, ముషీర్ బాబాతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 9న ఆదివారహా స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



కమాన్ పూర్, సెప్టెంబర్ 06,(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా,కమాన్‌పూర్ మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీ ఆదివార స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీ ఆదాయాన్ని ఈ నెల 9వ తేదీన (బుధవారం) ఉదయం 10:00 గంటలకు స్వామివారి కళ్యాణమ oటపంలో లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ముస్కాల దామోదర్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) కొనన కాంతరెడ్డి లు తెలిపారు. ఇటీవల అత్యంత వైభవంగా జరిగిన శ్రీ ఆదివార స్వామి వారి జయంతి ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాలతో పాటు రోజువారీగా దర్శనానికి వచ్చే భక్తులు తమ మొక్కుబడులలో భాగంగా హుండీలో వేసిన కానుకలు, ఆదాయాన్ని అధికారికంగా లెక్కించేందుకు ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. హుండీ లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, పక్కాగా సాగేందుకు గాను వివిధ శాఖల అధికారులకు ముందస్తు సమాచారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది సమక్షంలో ఈ లెక్కింపు సాగనుంది. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక పురప్రముఖులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై లెక్కింపు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆలయ చైర్మన్ దామోదర్, ఈవో కాంతరెడ్డి విజ్ఞప్తి చేశారు.



# సీఎం రేవంత్ రెడ్డి పై విషప్రచారం




కరీంనగర్ క్రైమ్, సెప్టెంబర్ 06 (జనంసాక్షి ) :తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య, అవమానకర విష ప్రచారాన్ని ఖండిస్తూ, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ నేడు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను అవమానకర రీతిలో మార్ఫింగ్ చేసి “ఓటుకు నోటు” అంటూ ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా కొందరు టీఆర్ఎస్ బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో, బహిరంగంగా దుష్ప్రచారం చేస్తున్నారు.ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రిని కనీసం ముఖ్యమంత్రిగా కూడా చూడకుండా అత్యంత నీచాతినీచంగా ప్రవర్తిస్తూ, ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పరువు నష్టం కలిగించే చర్య మాత్రమే కాకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమర్థవంతమైన పరిపాలనతో వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్కసుతో ఓర్వలేక ఇలాంటి అసత్యపు ప్రచారాలు ఆరోపణలు చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులపై అంజన్ కుమార్ మండిపడ్డారు.ఈ అసత్య ప్రచారాన్ని సృష్టించిన, ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులపై, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బి న్ స్ ) చట్ట ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లేఖ ద్వారా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్టీపిఎస్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మడుపు మోహన్, కార్పొరేటర్ వరాల నరసింగం, నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ, నాయకులు షాహిద్, పెంట శేఖర్, మహమ్మద్ ఇమ్రాన్, మహాలక్ష్మి,విలాసాగర్, ఆసిఫ్, మహేష్, శ్రీనివాస్, ఇమ్రాన్ ఘని, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల 14వ వార్డులో వనమహోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే




జగిత్యాల బ్యూరో సెప్టెంబర్ 6 (జనంసాక్షి)పురపాలక సంఘం ఆధ్వర్యం లో 14వ వార్డులో వన మహోత్సవం సందర్భంగా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వార్డు మహిళలకు మొక్కలు ఆదివారం పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .అనంతరం ఫిల్టర్ బెడ్ దగ్గర 5 లక్షల తో గ్రీన్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేసి, నూతనంగా నిర్మిస్తున్న 15 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్ని పచ్చదనంతో, పరిశుభ్రతతో, ఆదర్శ పట్టణంగా ఉంచడం అందరి బాధ్యత మున్సిపల్ వార్డులో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి ఇంటి ముందు ఒక మొక్క పెంచితే మన పట్టణంలో పచ్చదనం పెరుగుతుంది, వాతావరణ కాలుష్యం తగ్గుతుంది,నీడని ఇస్తుంది.అదేవిధంగా ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేయడానికి నిర్మిస్తున్న వాటర్ ట్యాంకుల పనులను పరిశీలించాం. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం అందించాలి అని అధికారులను ఆదేశించాం.15 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ ధర్మ సముద్రం వద్ద, 16 లక్షల వాటర్ ట్యాంక్ కొత్త బస్టాండ్ వద్ద,16 లక్షల వాటర్ ట్యాంక్ ఎస్ కె ఎన్ ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల వద్ద,16 లక్షల వాటర్ ట్యాంక్ సరస్వతి గుట్ట పైన,రాయికల్ పట్టణంలో తాగు నీరు కరువు తీర్చడం కోసం 16లక్షల లీటర్ల ట్యాంక్ నిర్మాణం ప్రైవేట్ భూమి తీసుకొని భవిష్యత్తులో తాగు నీటి ఇబ్బంది లేకుండా నిర్మాణం చేస్తున్నాం అన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం, జగిత్యాలను పచ్చని పట్టణంగా మార్చడానికి కృషి చేస్తా అన్నారు .ఇందిరమ్మ ఇళ్ల మంజూరు.లో దళితులు బీసీ లు మైనార్టీ లకు అధిక ప్రాధాన్యత కలిగిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,కమిషనర్ సత్య ప్రణవ్, డి సి సి అధ్యక్షులు గజంగి నందయ్య,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,కౌన్సిలర్ స్వప్న గిరిధర్, శంకర్,,మల్లేష్,చంద్రయ్య,రహీంశంకే మహేష్, నాయకు లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలను ఆదుకునేందుకే ఆలంబన

## ప్రతీ నెల రూ 1500 సరుకుల పంపిణీ




బోధన్, సెప్టెంబర్ 6 ( జనంసాక్షి ) : పేద కుటుంబాలను ఆదుకునేందుకే ఆలంబన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా పేదరికంలో ఉండి వివిధ ప్రమాదాలలో తల్లిదండ్రులను కోల్పోయిన ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు ప్రతినెల 1500 రూపాయలు విలువైన కిరాణా సరుకులు అందించడం జరుగుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఆదివారం బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాలులో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్, రోటరీ క్లబ్ ఆఫ్ బోధన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆలంబన అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పేద కుటుంబాలు తల్లిదండ్రులను కోల్పోయిన కుటుంబాలను గుర్తించి వారికి సరుకులను బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ రోటరీ క్లబ్ ప్రతినిధుల చేతులమీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ చాటర్ ప్రెసిడెంట్, రోజ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ దేవ్ అమర్, అధ్యక్షులు కే అజయ్ కుమార్, ఆలంబన చీఫ్ కోఆర్డినేటర్ వి రమేష్ చంద్ర, సభ్యులు విజయలక్ష్మి, వి సతీష్, లక్ష్మీ ప్రసన్న, బోధన్ రోటరీ క్లబ్ అధ్యక్షులు ఓంకార్ శ్రీనివాసరాజు, కార్యదర్శి అల్లే రమేష్, కోశాధికారి తూము శరత్ రెడ్డి, ప్రతినిధులు సూర్య, ఉదయ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు

**- బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఫీజు బకాయిలు తక్షణమే చెల్లించాలి**

**- ఫీజులు చెల్లించకుంటే 'చలో కలెక్టరేట్, చలో ప్రజాభవన్'**

**పెద్దపల్లి(రూరల్),సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ ఫీజు బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించి,నిరుపేద దళిత విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య,జిల్లా ఉపాధ్యక్షులు,సుద్దల మాజీ ఎంపీటీసీ సంకనపల్లి లక్ష్మయ్య,ఆదిజంబవ అరుంధతీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటగిరి పాపయ్య డిమాండ్ చేశారు.ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో దివంగత మర్రి చెన్నారెడ్డి హయాంలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఎంతోమంది దళిత విద్యార్థులు కార్పొరేట్ స్థాయి విద్యనభ్యసించి ఐఏఎస్,ఐపీఎస్, ఇంజనీర్లుగా ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని గుర్తుచేశారు.ఈ పథకం కింద డే స్కాలర్ విద్యార్థులకు ఏటా రూ,28 వేలు,5వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు విద్య,హాస్టల్ సదుపాయాలతో కలిపి రూ.48 వేల చొప్పున ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనూ సంవత్సరాలుగా ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.ప్రభుత్వం నుండి బిల్లులు రాకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు దళిత పిల్లలకు పుస్తకాలు, డ్రెస్సులు,బోధనా మెటీరియల్ ఇవ్వడం లేదని,కొన్నిచోట్ల తరగతుల నుండి బయటకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తీవ్ర మనస్తాపానికి గురైన ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు ఇకపై తమ వల్ల కాదంటూ విద్యార్థులను పంపవద్దని జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించే దుస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు.బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించామని చెప్తున్న ప్రభుత్వం,ఎస్సీ సంక్షేమ శాఖకు చెందిన నిధుల నుండి బెస్ట్ అవైలబుల్ పథకానికి తక్షణమే బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి అసెంబ్లీ వేదికగా లేదా ప్రత్యేక బడ్జెట్ ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. రాబోయే 15 రోజుల్లోగా ఫీజు బకాయిలు చెల్లించకపోతే ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం,ఆదిజంబవ,అరుంధతీ సంఘాలు, దళిత ఐక్య వేదికల ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.మొదటి విడతగా చలో కలెక్టరేట్ ఆ తర్వాత చలో ధర్మపురి అనంతరం చలో ప్రజాభవన్ కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.






## కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు తో ఇంటింటా ప్రజలకు అవగాహన

**పెద్దపల్లి(రూరల్),సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం తురుకల మద్దికుంట గ్రామంలో ఆదివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాలతో పెద్దపల్లి మాజీ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డు ఇంటింటికి తిరిగి ప్రజలకు చూపించారు. సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో 420 హామీలు ప్రజలకు ఇచ్చి మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముత్యాల రాము, గ్రామ శాఖ అధ్యక్షులు చాంద్ పాషా, డి ఐలయ్య, బుర్ర నరేష్, ముక్కెర లక్ష్మయ్య, ఏ స్వామి, ఎండి అజ్జు, నవాబ్ పాషా, ఏ స్వామి, ఈ శంకర్. వికలాంగుల వైస్ ప్రెసిడెంట్ బి నాగరాజు. తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలి

**○ చిన్న వయసులోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి**

**○ రాజన్న సిరిసిల్ల జిల్లా గర్జనపల్లి విద్యార్థులకు ఓపెన్ హౌస్ పై అవగాహన**

**○ పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకునేలా కృషి చేయాలని పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి అన్నారు. ఆదివారం తమ సొంత గ్రామం లో విద్యను అభ్యసించిన ప్రభుత్వ హై స్కూల్ పాఠశాల రాజన్న సిరిసిల్ల జిల్లా గర్జనపల్లి విద్యార్థుల కోరిక మేరకు పెద్దపల్లి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న రామ్ రెడ్డి జిల్లా పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించేందుకు విద్యార్థులను విహారయాత్రకు తీసుకువచ్చారు.ముందుగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో పరిధిలో విద్యార్థులకు ఓపన్ హౌస్ పై సీఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్, జూలపల్లి ఎస్సై మల్లేష్, సుల్తానాబాద్ అదనపు ఎస్సై ఎస్సై అశోక్ రెడ్డి లు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో ఉన్న ఫిర్యాదులు రిసెప్షన్ కౌంటర్, రైటర్ రూమ్, సీఐ విధులు నిర్వహించే ఛాంబర్ తో పాటు ఎస్సై విధులు నిర్వహించే సాంబార్ పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించే ప్రదేశాలను విద్యార్థులకు చూపిస్తూ క్షుణ్ణంగా వివరించారు.అనంతరం నిందితులను ఉంచే గదుల తో పాటు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను విద్యార్థులకు చూపిస్తూ వివరించారు. అనంతరం డిసిపి భూక్య రామ్ రెడ్డి విద్యార్థులను పోలీస్ స్టేషన్ లో చూసిన వాటిపై అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు వివిధ ప్రశ్నలు వేయగా వాటికి సమాధానాలు ఇచ్చారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ,తమ సొంత గ్రామంలో తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు తమ పరిధిలోని వివిధ ప్రాంతాలపై అవగాహన కల్పించి భూమా నాయక్ భూక్య గారి సామాజిక సేవ సంస్థ,సీతారాం నాయక్ తండ గర్జనపల్లి అధ్యక్షురాలు విజయ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని విద్యార్థులు చిన్నతనం నుండి లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకునేలా విద్యను అభ్యసించాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చట్టాలు న్యాయాలపై అవగాహన పెంచుకోవాలని సూచిం చా ర ం . వి ద్యా ర్థ లకు తమ స ం స్థ ఎ ప్పు డు అండగా ఉంటుం దని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం,డిసిపి కార్యాలయం ఎన్టిపిసి లను సందర్శించడానికి వెళ్లారు.ఈ కార్యక్రమంలో గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని పోలీసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## పాత్రికేయులకు ఘన సన్మానం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి పుర స్కరించుకొని వాసవి వారోత్సవా ల్లో భాగంగా,సుల్తానాబాద్ లో పాత్రికే య మిత్రులను,స్థానిక వైశ్య భవన్ లో సాదుల సుగుణాకర్, తొర్రి కొండ శ్రీనివాస్, సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, పెగడ చందు, న్యాతరి శ్రీనివాస్, మంద శ్రీనివాస్, బోయిని వినోద్, సుంక శ్రీధర్, విశ్వనాథ్, పళ్ళ మహేష్, తదితరులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అల్లంకి లింగమూర్తి, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీలు ఎల్లంకి రాజన్న ,కాసం సత్యనారాయణ,జిల్లా ఇన్చార్జ్ (ఉమెన్ ఎంపవర్మెంట్) బాదం వాని ,జిల్లా ఇన్చార్జ్ (సర్వీసెస్ )యాంసాని రమాదేవి , జిల్లా చైర్పర్సన్ జై శెట్టి సుమ,జోన్ చైర్పర్సన్ అల్లంకి హరీష్ కుమార్ వాసవి క్లబ్ అధ్యక్షులు రామిడి రవీందర్ కోశాధికారి పుల్లూరి రమేష్,వాసవి వనిత క్వీన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఎల్లంకి విజయ ప్రధాన కార్యదర్శి నార్ల మాధవి,కోశాధికారి కొమురవెల్లి చంద్రకళ,వాసవి క్లబ్ సభ్యులు పల్లా సురేష్ నార్ల శ్రీనివాస్,జైశెట్టి రాంప్రసాద్,వాసవి క్లబ్ సభ్యులు,వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో,సుల్తానాబాద్ నేతల సందడి

**- విజయ రమణారావు కు అభినందనలు వెలువా**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** ప్రభుత్వ విప్ విజయ రమణారావు తన ఛాంబర్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించు కొని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాదుకు తరలివెల్లి విజయ రమణారావుకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ విప్ కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ మండల నాయకులు సందడి చేశారు.పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు. హైదరాబాదుకు తరలి వెల్లిన వారిలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్,మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్,కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వర ప్రదీప్,బాకం సాయికిరణ్,తొర్రి కొండ ప్రభాకర్,అమరిశెట్టి రాకేష్,తిరుపతి,కుమార్ కిషోర్,రవీందర్,సీనియర్ కాంగ్రెస్ నేత రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న,జానీ,గాదాసు రవీందర్,గరిగే శ్రీనివాస్,సిద్ధ తిరుపతి,చింతల రాజు, గాజుల హరీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# వారి!! దూకుడే!! వారికి ఆత్మవిశ్వాసం నింపింది

**○ సేవా భావానికి,నిలువెత్తు నిదర్శనం!!!**

**○ అవార్డుల పంట!!!మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ కు బెస్ట్ జి ఈ టి అవార్డు**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** సామాజిక సేవా రంగంలో వారి దూకుడే,వారికి అవార్డుల పంట పండిందని డి స్ట్రిక్ట్ గవర్నర్ సింహరాజు కోదండరాం కొనియాడారు. రామగుండంలో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి సేవాభినందన, టెన్త్ డిస్టిక్ అవార్డ్స్ సెలబ్రేషన్లో సుల్తానాబాద్ చెందిన ప్రముఖ బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ కుబెస్ట్ జిఈటి అవార్డుతో సత్కరించారు. అంతేకాకుండా పట్టడానికి చెందిన జూలూరి అశోక్ కుమార్ కు, బెస్ట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అవార్డు,జూపల్లి తిరుమల రావు కు,బెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ అవార్డు సుధీర్ రావు కు,బెస్ట్ సెక్రెటరీ అవార్డు సతీష్ కు, బెస్ట్ ట్రెజరర్ అవార్డు లను తమ సేవలను గుర్తించి అవార్డులు ప్రకటించారు.ఈ సందర్భంగా, డిస్ట్రిక్ట్ గ ్ వ ం ్ ౖ ం సింహరాజుకోదండరాం మాట్లాడుతూ, సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ప్రతినిధులు, చాలా సేవలందించారని అభినందించారు. వారి సేవలను గుర్తించి వారికి అవార్డులు ప్రకటించడం జరిగిందన్నారు.రానున్న రోజులలో లయన్స్ క్లబ్ ను మరింత ముందుకు తీసుకుపోవాలని సూచించారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ప్రముఖ లయన్స్ క్లబ్ ప్రతినిధి బిజెపి సీనియర్ నేత మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ,అవార్డులు రావడంతో తమపై మరింత భారం పెరిగిందన్నారు. లయన్స్ క్లబ్ సామాజిక సేవ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి ఉన్నత స్థాయిలో నిలుపుతామని,తమకు అవార్డులు రావడం పట్ల సంతోషంగా ఉందన్నారు.



# సెప్టెంబర్ 10 "ఛలో హైదరాబాద్" మహాధర్నాను విజయవంతం చేద్దాం

## టీజీ ఇ జెఎసి చైర్మన్ బొంకూరి శంకర్



**పెద్దపల్లి,సెప్టెంబర్ 05(జనంసాక్షి) :** సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మహాధర్నా "ఛలో హైదరాబాద్" కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేయాలనే లక్ష్యంతో టీజీ జెఏసి పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో శనివారం కాంప్లెక్స్‌లోని రూమ్ నెం.329లో జిల్లా స్థాయి సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు.సమావేశంలో జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు,కార్మిక సంఘాల సమన్వయంతో భారీ ఎత్తున హైదరాబాద్‌కు తరలివెళ్లే కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.శాఖల వారీగా, సంఘాల వారీగా ఉద్యోగుల సమీకరణ,బస్సుల ఏర్పాటు, మండలాల వారీ బాధ్యతల కేటాయింపు,ప్రచార కార్యక్రమాలు, సమన్వయ కమిటీల ఏర్పాటు తదితర అంశాలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించారు.సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతి ఉద్యోగి బాధ్యతగా పాల్గొనాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపు, హెల్త్ కార్డు సమర్థవంతమైన అమలు, పదోన్నతులు, బదిలీలు, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10 మహాధర్నాను చారిత్రాత్మక విజయంగా నిలపాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టీ జే ఏ సీ కన్వీనర్ తూము రవీందర్, టీ జీ ఓ కార్యదర్శి సురేష్, యుటిఎఫ్ లక్ష్మణ్, టి పి టి ఎఫ్ పోచయ్య, టి ఎస్ పి ఆర్ టి యు చల్లటి శ్రీనివాస్, కిషన్ , కండి సారయ్య రాష్ట్ర కార్యదర్శి ,టీఎన్జీఓ సంఘం నుండి కొమరయ్య,అనిత,ఆడెపు శ్రీనివాస్,మహేందర్ రెడ్డి ,శ్రీనివాస్ గౌడ్ ,శ్రీధర్, ప్రవీణ్,సౌమ్య,శిల్ప,నూకల శంకర్,పవన్, ప్రేమ్, సాధిక్ వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్,కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,ముఖ్య నాయకులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.



## స్పెషల్ క్యాంపెయిన్లో భాగంగా పలు గ్రామాలను తనిఖీ చేసిన ఆర్డీఓ రాజేంద్ర కుమార్

**ఓటరు జాబితా నమోదులో తప్పులు ఉంటే ఫారం 8లో నమోదు చేయించాలి**

**జనం సాక్షి,ఇందల్వాయి**

ఓటర్ హక్కు నమోదు లో భాగంగా స్పెషల్ క్యాంపెన్లో నిజామాబాద్ డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేంద్ర కుమార్ ఆదివారం పలు గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.గన్నారం, మెగ్యానాయక్ తండా, సిర్నాపల్లి,నల్లవెల్లి,గౌరారం గ్రామాలలో పర్యటించారు. స్పెషల్ ఇంటెన్సు రివిజన్ భాగంగా కొత్త ఓటర్ నమోదు పేరు లేదా ఓటర్ జాబితాలో ఎవరివైనా తప్పులు ఉన్నట్లయితే ఫామ్ 8లో చేర్చాలని తాహసిల్దార్ బాలయ్య కు సూచించడం జరిగింది, ఇట్టి ఓటర్ జాబితా ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసే విధంగా చూడాలన్నారు. ఓటర్ జాబితా నూరు ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ బాలయ్య, జిపిఓలు రాజేశ్వర్, సందీప్,లింబాద్రి,రవీందర్, సూపర్వైజర్లు చరణ్, అనిత పాల్గొనడం జరిగిందని తాహసిల్దార్ బాలయ్య తెలిపారు.



## విద్యార్థులు-యువత భవిష్యత్తుతో కాంగ్రెస్ చెలగాటం

**- 420 హామీల అమలులో ఘోర వైఫల్యం - మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు.కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన పోరుబాటలో భాగంగా శనివారం పెద్దపల్లి పట్టణంలో విద్యార్థులు, యువతతో భారీ ర్యాలీ నిర్వహించగా,నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి సుమారు 5 వేల మంది విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కమాన్, జెండా చౌరస్తా, పెద్ద మసీదు, అమర్‌నగర్ చౌరస్తా మీదుగా అయ్యప్ప టెంపుల్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు,జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, యూత్ కమిషన్, యువతకు వడ్డీలేని రుణాలు, విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా భరోసా, విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సహాయం వంటి హామీలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం అనేక చర్యలు చేపట్టామని, కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలతో పాటు హైదరాబాద్‌ను ఐటీ, పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసి యువతకు అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా విద్యార్థులు, నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని మండిపడిన ఆయన, యువత భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, 420 హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,విద్యార్థి,యువజన నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవా రత్న అవార్డు అందుకున్న వలస నీలయ్య

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర నేతన్న టీవీ అవార్డు ఫంక్షన్లో ఉత్తమ సేవ రత్న అవార్డును వలస నీలయ్యకు,అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు స్వామి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కామర్థపు మురళి చేతుల మీదుగా అందజేశారు.అవార్డు పొందినందుకు గాను ఎంతో తృప్తిగా ఉందని వలస నీలయ్య ,నేతన్న టీవీ సి ఓ రాజేందర్ కి ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా అందగట్ల స్వామి కి,కామత్తపు మురళి కి,అఖిలభారత అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా కట్కూరి సత్యనారాయణరెడ్డి



**పెద్దపల్లి(రూరల్),సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా కట్కూరి సత్యనారాయణరెడ్డి నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మీనర్సయ్య, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా ఇన్‌చార్జి నాగపూరి రాజమౌళిగౌడ్, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్‌తో పాటు జిల్లా నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జిల్లాలో కిసాన్ మోర్చాను మరింత బలోపేతం చేయడంతో పాటు రైతుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.

## ద్విచక్ర వాహనం దొంగలించిన వ్యక్తి అరెస్టు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని ఆదర్శ్ నగర్ కు చెందిన మొంగాని సతీష్ అనునతడు తేది.01.09.2026 నాడు రాత్రి అందాదా 9గంటలకు తన స్కూటీని వారి ఇంటి ముందు పార్క్ చేసి మరసటి రోజు ఉదయం చూడగా తన బైక్ కనిపించక పోయేసరికి చుట్టూ ప్రక్కల వెతికిన ఎలాంటి సమాచారం లేకపోయేసరికి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తన బైక్ ను దొంగిలించుకొని వెళ్లినారని పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఎస్ఐ కె,నరేష్ కేసు నమోదు చేసి శనివారం నిందితుడైనా ఎండి ఇంతియాజ్ సాగర్ రోడ్, పెద్దపల్లి అనునతడిని పెద్దపల్లి బస్ స్టాండ్ దగ్గరలో తను దొంగలించిన స్కూటీ పై వెళు ఎదగా పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ నరేష్ తెలిపారు.విచారణలో నిందితుడు లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం నేరం చేసినట్లు ఒప్పుకోవడం జరిగినది.అలాగే నిందితుడిపై 2019 లో పెద్దపల్లి పోలీస్ స్టేషన్ నందు గంజాయి కేసు నమోదు చేయబడినట్లు తెలిపారు.

## సెప్టెంబర్ 09న జాబ్ మేళానిర్వహణ : జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** సుభగృహ ప్రాజెక్ట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,హైదరాబాద్ సంస్థలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం సెప్టెంబర్ 09వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ 233, పెద్దపల్లిలో సెప్టెంబర్ 09వ తేదీన ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. సుభగృహ ప్రాజెక్ట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ మేనేజర్స్, టెలికాలర్స్ పోస్టులకు ఖాళీలు ఉన్నాయని, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ మేనేజర్స్ పోస్టులకు ఏదైనా డిగ్రీ, ఎంబీఏ, బీటెక్ విద్యార్హత కలిగిన పురుష అభ్యర్థులు అర్హులని, ఈ పోస్టులకు నెలకు రూ.15,000 నుంచి రూ.18,000 వరకు వేతనం లభిస్తుందని పేర్కొన్నారు.టెలికాలర్స్ పోస్టులకు ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన మహిళా అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ పోస్టులకు నెలకు రూ.15,000 వేతనం లభిస్తుందని పేర్కొన్నారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 09వ తేదీన ఉదయం 10 గంటలకు తమ సీవీ/రెజ్యూమ్, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు, ఆధార్ జిరాక్స్ , అనుభవ ధ్రువపత్రాలతో జాబ్ మేళాకు హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ సూచించారు.అర్హత కలిగిన అభ్యర్థులు ఈ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 8985336947 ,8121262441 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## వ్యక్తులపై కాకుండా వ్యవస్థ ఆధారంగా పనిచేసేలా

# విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి :కలెక్టర్

- ఉపాధ్యాయులు తాము ఆచరిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి

- ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఉపాధ్యాయులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించిన్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి, అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం ఉన్న విద్యా వ్యవస్థకు, నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన యుగంలోని విద్యా వ్యవస్థకు ఎంతో తేడా ఉందని అన్నారు. వ్యవస్థ చాలా వేగంగా మారుతున్న నేపథ్యంలో మనం కూడా అందుకు అనుగుణంగా మారాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా జిల్లాలో వ్యక్తులపై ఆధారపడకుండా, వ్యవస్థ ఆధారంగా పనిచేసేలా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఎవరైనా ఉన్నా, లేకపోయినా వ్యవస్థ బలంగా, సమర్థవంతంగా పనిచేసేలా విధానాలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాము ఎప్పుడూ కేవలం నంబర్లు, ర్యాంకుల కోసం ప్రయత్నించలేదని, ప్రక్రియను బలోపేతం చేయడంపైనే ప్రధానంగా దృష్టి సారించామని తెలిపారు. ప్రక్రియ సక్రమంగా ఉంటే



ఫలితాలు, ర్యాంకులు సహజంగానే వస్తాయని పేర్కొన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా జిల్లాలోని పలువురు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా ధికారులు, ఉపాధ్యాయులతో నిరంతరం చర్చిస్తూ విద్యా వ్యవస్థను మరింత మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అందరి సమష్టి కృషి, సహకారంతో వ్యక్తులతో సంబంధం లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించగలిగామని అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సహకరించిన ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తన పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా విధానాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన 58 ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి, అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం. షేక్, సెక్టోరియల్ అధికారి, మల్లేశం మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చినా హామీలను అమలు చేయడంలో విఫలం

**భిక్కనూరు సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** భిక్కనూరు మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినూత్న పద్ధతిలో"ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీల బాకీ కార్డులు"అందజేశారు, రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక రకాల హామీలను మేనిఫెస్టోలో ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలం అయిందని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు వ్యంగంగా వ్యాఖ్యలు చేశారు, ఈసందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజలకు అనేక రకాల హామీలతో ప్రజల ఓట్లు పొంది అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంపై దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు,ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందె మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తునికి వేణు ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ బోడపుంటి నరేష్, మాజీ ఎంపీటీసీ సరస్వతి ప్రభాకర్,మాజీ వార్డు సభ్యులు కొండయ్య గారి భాను,రవి, తదితరులు పాల్గొని హామీలు ఎన్నికల వరకేనా? బాధ్యులు మాత్రం ప్రజలకేనా? అంటూ కనీసం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు గుర్తుకోసం "బాకీ కార్డులను" చూసి ప్రజలు గుర్తు చేసుకుంటారని వ్యాఖ్యానించారు,ఈకార్యక్రమం చేపట్టడంతో ప్రజల్లో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పెద్దపెల్లి పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తామే స్వయంగా అధ్యాపకులుగా మారి బోధనలోని అమృతత్వాన్ని చవిచూశారు మరియు విద్యార్థులు వారి వారి అధ్యాపకులను గొప్పగా సన్మాన సత్కారాలను చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి లో నుంచి భారత రాష్ట్రపతి స్థాయికి చేరుకొని ప్రపంచం గర్వించదగిన మేధావిగా ఎదిగారని అలాంటి వ్యక్తి అధ్యాపక వృత్తిలో నుంచి రావడం యావత్



భారతదేశంలోని అధ్యాపకులందరికీ కూడా గర్వకారణమని అతని యొక్క జన్మదిన ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం ఆనందదాయకమని విద్యార్థులు అధ్యాపకులు వారిని ఆదర్శంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సురేష్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

## పల్లవి పాఠశాల లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పల్లవి పాఠశాల కరస్పాండెంట్





మాట్లాడుతూ విద్యార్థులు గురువులను గౌరవిస్తూ క్రమ శిక్షణతో మేదులుకొని విద్యను అభ్యసించాలని శోభారాణి ప్రేరణాత్మకమైన ప్రసంగాన్ని, అందించారు. అలాగే ప్రిన్సిపాల్ జరీనా మేడమ్,వ్యవస్థాపక ప్రిన్సిపాల్ వాణి విద్యా దృక్పథం, విలువలను తెలియజేస్తూ ప్రసంగించారు. సీనియర్ అధ్యాపకులు సంతోష్ కుమార్ సర్, తెలుగు అధ్యాపకులు మధుతల మేడమ్, కోఆర్డినేటర్ శ్వేత పవిత్రమైన గురు–శిష్య పరంపర విశిష్టతను చాటి చెప్పారు. విద్యార్థులు ప్రదర్శించిన రంగురంగుల నృత్య రూపకాలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హృదయపూర్వకమైన సన్మాన కార్యక్రమంలో విద్యార్థులందరూ ఉపాధ్యాయులకు తమ తీవ్ర కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ మరపురాని వేడుకను నిర్వహించినందుకు పాఠశాల యజమాన్యం,సిబ్బంది మరియు విద్యార్థుల తరపున కరస్పాండెంట్ శోభారాణి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులు కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ని మరియు ప్రిన్సిపాల్ జే. రవీందర్ ని మరియు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు .అనంతరం కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఒక బీద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలు పడి అత్యున్నత విద్యను అభ్యసించి మొదటగా ఒక ఉపాధ్యాయునిగా తరువాత ప్రొఫెసర్ గా వైస్ ఛాన్సలర్ గా మన భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ఒక గొప్ప వ్యక్తిగా ఎదిగినటువంటి వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అని కొనియాడారు. అతను చేసినటువంటి సేవలకు గుర్తింపు గాను మన భారత ప్రభుత్వము అతనికి భారతరత్న బిరుదునిచ్చి సత్కరించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు మీరందరూ



రాధాకృష్ణన్ గురించి తెలుసుకొని వారి యొక్క పుస్తకాలు చదివి అతని లాగా గొప్పగా ఎదగాలని సూచించడం జరిగింది. అతని యొక్క జన్మదినాన్ని గురుపూజోత్సవం గా మన భారతదేశంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తూ అజ్ఞాన అంధకారాలు తొలగించి జ్ఞానం అనేటువంటి వెలుతురు నింపేటువంటి వాడు గురువు అని తల్లిదండ్రుల తర్వాత మన సమాజంలో గురువుకు అత్యున్నత స్థానాన్ని ఇవ్వడం జరిగిందని కాబట్టి గురువులను సత్కరించుకోవడం మన భారతదేశ సాంప్రదాయంలో ఒక భాగం అని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈ రోజున విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్య బోధించడం జరిగినది వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించినటువంటి విద్యార్థులకు బహుమతులను ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గురువులను సన్మానించిన తెనుగువాడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** గురుదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రోజున తెనుగువాడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు పూలమాలలు, శాలువాలు అందించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీలత మాట్లాడుతూ,విద్యార్థులు గురువులను గౌరవిస్తూ, క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు





మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గురువుల పట్ల చూపిన గౌరవం,అభిమానం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మశాలి యువత రాజకీయాలలో రాణించాలి

**- పద్మశాలి కమ్యూనిటీ నీ పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం - పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి**



పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) : పద్మశాలి యువత రాజకీయాలలో రాణించాలని పెద్దపల్లి పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేర్గు యాదగిరి, ప్రధాన కార్యదర్శి బోట్ల సాగర్ అన్నారు.పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి ఆదేశాల మేరకు ఆదివారం పెద్దపల్లి పట్టణ పద్మశాలి సంఘం కమ్యూనిటీ స్థలంలో సమావేశమూ ఏర్పాటు చేయగా జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు కొలిపాక సత్తయ్య, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చిప్ప భాస్కర్,స్వతంత్ర కుమార్,వడ్డేపల్లి నరేందర్ సమక్షంలో పెద్దపల్లి పట్టణ యువజన కమిటీ సమావేశం నిర్వహించి పెద్దపల్లి పట్టణ నూతన కార్యవర్గాన్ని జిల్లా యువజన సంఘం ఆధ్వర్యంలో యువత అందరూ కలిసి ముక్తకంఠంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెద్దపల్లి పట్టణ యువజన సంఘం అధ్యక్షుడిగా పులి రాజు,ప్రధాన కార్యదర్శిగా మోర హరేందర్,ఉపాధ్యక్షులుగా ఆల్లె శివకుమార్, గుండేటి గణేష్,చిప్ప నరసయ్య,మెరుగు నరేష్,బంక రాజేష్,కోశాధికారిగా గుండేటి అరుణ్, కార్యదర్శిగా గాదాసు మధుకర్,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వేముల నందీవ్,అడిచర్ల ఆంజనేయులు, మిట్టపల్లి అభిషేక్, కార్య వర్గ సభ్యులనులను యువత అందరు కలిసి ఏకాథాటిపై ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గత పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుతం మూడేళ్లు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలి కమ్యూనిటీని పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పెద్దపల్లి పద్మశాలి కమ్యూనిటీ కి ఇంతవరకు స్థలాన్ని కేటాయించలేదని పేర్కొన్నారు.ఎన్నికలలో హామీలు ఇచ్చి అనంతరం హామీలను తుంగలో తొక్కడవే తప్ప ఆచరణలో అమలు చేయడం లేదన్నారు.ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు గడిచిన నియోజకవర్గంలో పద్మశాలి కమ్యూనిటీకి చేసిందేమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో పద్మశాలీల అభ్యున్నతికి అభివృద్ధికి పాటుపడే నాయకులకు మద్దతు తెలుపుతామన్నారు. ప్రభుత్వం 52 సంవత్సరాలు నిండిన ప్రతి పద్మశాలి వ్యక్తికి ఏలాంటి నిబంధనలు లేకుండా చేనేత పింఛన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఎన్నుకోబడిన నూతన కమిటీని యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం,యువజన సంఘం,పద్మశాలి కులస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 20వరకు డిపార్ట్‌మెంటల్ క్రీడాపోటీలు..

**- సింగరేణి అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి..**



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి రామగుండం ఆర్‌జీ-1 ఏరియాలో (డబ్ల్యుపీఎస్ అండ్ జీఏ) ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి సంబంధించిన సెప్టెంబర్ 7నుంచి 20వ తేదీ వరకు డిపార్ట్‌మెంటల్ క్రీడా పోటీలు ప్రారంభించనున్నామని అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు.ఉద్యోగుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు,ఆరోగ్యకరమైన పోటీ వాతావరణాన్ని కల్పించేందుకు ఈ పోటీలను నిర్వహించనున్నామని ఆయన పేర్కొన్నారు.అవుట్ డోర్ గేమ్స్ వివరాలు వాలీబాల్ పోటీలు ఈనెల 7న,బాల్ బ్యాడ్మింటన్ 8న.బాస్కెట్‌బాల్ 9న, కబడ్డీ 10న, లాన్‌టెన్నిస్ 11న, హాకీ 12న, ఇండోర్ గేమ్స్ చెస్ 13న, షటిల్ బ్యాడ్మింటన్ (పురుషులు అండ్ మహిళలు)13,బాడీబిల్డింగ్,వెయిట్ లిఫ్టింగ్ అండ్ పవర్ లిఫ్టింగ్ 13న, సాంస్కృతిక కార్యక్రమాలు 20న,క్యారమ్ 20న, టేబుల్ టెన్నిస్ 20న నిర్వహిస్తామని సింగరేణి అధికార ప్రతినిధి పేర్కొన్నారు.ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు నిర్ణీత తేదీ, సమయానికి హాజరు కావాలి, అన్ని గనులు, విభాగాల అధికారులు తమ ఉద్యోగుల్లో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహించి,అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికార ప్రతినిధి, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు.

## కృష్ణవేణి పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..

**- 15 ఏళ్లుగా విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులకు..**

**- ఎక్సలెన్సీ సర్వీస్ అవార్డ్ తో ఘన సత్కారం..**

**గోదావరిఖని, జనంసాక్షి :**

పారిశ్రామిక ప్రాంతం.. ఎన్టీపీసీ పరిసర ప్రాంత ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటూ విద్యారంగంలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్న ×కృష్ణవేణి పాఠశాలల్లో× ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి వివిధ తరగతులను నిర్వహిస్తూ, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల బాధ్యతలను స్వయంగా నిర్వర్తించడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యత, ఆత్మవిశ్వాసం, సమయపాలన వంటి విలువలను విద్యార్థులు అనుభవపూర్వకంగా నేర్చుకున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేలా ఈ స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఆసక్తికరంగా సాగింది.

పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో 15 సంవత్సరాలుగా తమ విలువైన సేవలను అందిస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం ఎక్సలెన్సీ సర్వీస్ అవార్డు తో ఘనగా సత్కరించింది. ఈ సందర్భంగా వారికి మెమెంటోలు, శాలువాలతో సన్మానం చేసి వారి సేవలను అభినందించారు.

ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సమాజానికి దిశానిర్దేశం చేసే ఉపాధ్యాయులను గౌరవించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.“నేటి విద్యార్థులే రేపటి పౌరులు. ఆ పౌరులను సన్మార్గంలో నడిపించడంతో పాటు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మహత్తర బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, వారిలో మానవీయ విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుత ఆలోచనా విధానాన్ని పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యం” అని అన్నారు.ఉపాధయులను సత్కరించడం గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు.పాఠశాల కరెస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు.“విద్యార్థుల్లో క్రమశిక్షణ, విలువలు, జ్ఞానం, దేశభక్తి, సేవాభావం వంటి సద్గుణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనది. ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితాన్నే కాదు… ఒక కుటుంబాన్ని, ఒక సమాజాన్ని, చివరకు ఒక దేశ భవిష్యత్తును మార్చగలడు” అని అన్నారు.ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, కృష్ణవేణి పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను ఆమె అభినందించారు.ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకోగా, విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల తమకున్న గౌరవం, అభిమానాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల ప్రాంగణమంతా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు, అభినందనలు, ఆనందోత్సాహాలతో సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళా సంక్షేమానికి పెద్దపీట

**చొప్పదండి ఎమ్మెల్యే మేడపల్లి సత్యం**



రామడుగు(జనంసాక్షి): రామడుగు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఒక వైపు అభివృద్ధి, మరొక వైపు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళుతుందన్నారు. అన్నివర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ముందుకు వెళ్తున్నామన్నారు. మహిళలకు ఐక్యత చిహ్నంగా స్వశక్తి సంఘాలకు బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయడానికి ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు మహిళా సంఘాలకు 26 వేల కోట్లు బ్యాంక్‌ల ద్వారా వడ్డీలేని రుణాలు అందించామన్నారు. మహిళలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి రేవంత్ సర్కార్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు పనికల్పిస్తూ, మహిళల ఆత్మగౌరవం పెంచుతున్నామన్నారు. . రామడుగు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో రాజేశ్వరి, ఎమ్మార్వో రాజమల్లయ్య, రామడుగు ఎస్సై రాజు, ఏఎంసి చైర్మన్ తిరుమల తిరుపతి, రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్, సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్, సర్పంచ్‌లు ఎలకపెల్లి దేవమ్మ లచ్చయ,మొయిజ్, వీర్ల నర్సింగరావు, నునుకొండ అంజలి, మల్లేశం, అనంతరెడ్డి, వనజ నరేందర్ రెడ్డి, మల్లేశం, మాజీ మార్కెట్ చైర్మన్ ఉప్పుని అంజన్న ప్రసాద్, వైస్ చైర్మన్ పిండి సత్యం, జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాడ శంకర్, పంజాల శ్రీనివాస్, తొంటి శేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుపురం పరశురామ్ గౌడ్, మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజమ్, కత్తి మధు, ఈశ్వర్,14వ వార్డు సభ్యులు సిరికొండ పల్లవి సాయి, స్వామి, అజయ్, రామ్ రెడ్డి,బిట్టు, పోచయ్య, లక్ష్మీనారాయణ, మాణిక్యం, వెంకటేష్, వివిధ గ్రామాలకు సంబంధించిన సర్పంచులు,ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మహిళ సంఘాల సభ్యులు, గామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# రుద్రంగిలో పారిశుద్ధ్యం అధ్వాన్నం

**చెత్తాచెదారం, పిచ్చిమొక్కలతో ప్రజలకు ఇబ్బందులు**

రుద్రంగి, సెప్టెంబర్ 6 (జనంసాక్షి): రుద్రంగి మండల కేంద్రంలో పారిశుద్ధ్యం పడకేసిందని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించి చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు, డ్రైనేజీల్లో నిలిచిన మురుగునీటిని పరిశీలించారు.ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మాట్లాడుతూ… గ్రామంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సర్పంచ్, అధికారులు సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కోట్లాది నిధులు తీసుకొస్తున్నామని చెప్పే కాంగ్రెస్ నాయకులు చెత్త తొలగించేందుకు పంచాయతీలో నిధులు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు ట్రాక్టర్లు,డంపింగ్ యార్డులు వంటి సౌకర్యాలు కల్పించామని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన సీసీ రోడ్ల నాణ్యతపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలన ప్రజలకు శాపంగా మారిందని,రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గంగం మహేష్, ఉప్పులూటి గణేష్, చెప్పాలా గణేష్, దయ్యాల నారాయణ,ఏనుగు రాజు, గసికంటి కొండయ్య, కాదాసు లక్ష్మణ్, సింగారపు గంగా రెడ్డి, తర్రే నరేందర్, బొడ్డు మల్లేశం,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

